స్థాపితము 1926 అక్టోబర్ వెం. ఏ- 93

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 101 | హైద్రాబాద్ | 18-4-1963 | గురువారము | 4 పేజీలు 7 నయాపైసలు

102357

### ఉపాధ్యాయులకు బస్ కన్సెషన్లు

హైదరాబాద్, ఏప్రిల్ 17; ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.పి- పాయ్ అధ్యక్షతన గత వారం సమావేశమైన ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వెంట్స్ జాయింటు స్టాఫ్ కౌన్సిల్ క్షణంట నగరాలలోని ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు బస్ కన్సెషన్ సౌకర్యాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి గట్టిగా సిఫారసు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మొదటి రోజులలో ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన ఉద్యోగులకే బస్ కన్సెషన్ ఇవ్వబడినది. తర్వాత రెండు సంవత్సరాలకు అప్పటి ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డిగారి కృషివల్ల తెలంగాణా ప్రాంతపు ఎస్-జి-టి-లకు గూడా ఈ సౌకర్యం ఇవ్వబడినా కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఉపాధ్యాయులకు ఇవ్వబడలేదు.

### ముఖ్యమంత్రికి రు. 50 వేలనిధి సమర్పణ

హైదరాబాద్, ఏప్రిల్ 17

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 61 వ జన్మదినోత్సవ సందర్భంగా వచ్చేవెల రు.50 వేలనిధి సమర్పించబడుతుంది. శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవ కమిటీ సమావేశంలో నేడు ఈ సందర్భంగా నిర్ణయం తీసుకోబడింది.

పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీపరనయ్య అధ్యక్షతన జరిగిన ఈ కమిటి సమావేశానికి వ్యాపారస్తులు, పరిశ్రమ పారులు హాజరయినారు. ఈ కమిటి కార్యదర్శి ఎర్రం సత్యనారాయణ ఎం-ఎల్-సి- ముఖ్యమంత్రికి ఈ నిధి ఎన్నికసమ మైదానంలో జరుపబడే స్టాలీలో అందచేయబడుతుందని తెలిపారు. ఒక అభినందన గ్రంథం గూడా ప్రచురింపబడుతుందని తెలిపారు.

# అవినీతి, పన్నుల ఎగవేతను ప్రభుత్వం సహించదు

## కాశ్మీర్ లోయ విభజన కూడదు

### న్యూయార్క్ టైమ్స్ విలేఖరికి ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూయార్క్, ఏప్రిల్ 17

కాశ్మీర్ లోయ ప్రదేశాన్ని విభజించి ఇండియా, పాకిస్తాన్లు పంచుకొనే వర్గీకరణవల్ల కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకపోగా మరింత క్లిష్టమౌతుందని ప్రధాని శ్రీ నెహ్రూ న్యూయార్క్ టైమ్స్ విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నట్లు నేడిక్కడ ప్రచురించబడింది.

ఆర్థిక రీత్యా, ప్రజాభిప్రాయం రీత్యా కూడా కాశ్మీర్ లోయ ఒక యూనిట్ గా ఉండవలసిందేనని దాన్ని విభజించడానికి భారతదేశం అంగీకరించదని శ్రీ నెహ్రూ అన్నారు. శ్రీనగర్ కు వాయవ్యంగా ఉన్న కాశ్మీర్ లోయను విభజించాలని శ్రీనగర్ కు భారత భూభాగంలోనే ఉంచాలని అమెరికా ప్రతిపాదించి ఉన్నట్లు పేర్కొనబడుతున్నది.

కాశ్మీర్ సమస్య పరిష్కారమౌతుందన్న ఆశాభావం తనకు లేకపోయినప్పటికీ సమస్య పరిష్కారం కావాలన్న ఆందోళన అతురత తమకుఉన్నందున విశాల మాత్రం పొందదలచ లేదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఏ పరిష్కారమైనా ఉభయ దేశాల్లో ప్రజామోదం పొందలేదని అయూబ్ ఖాన్ పెట్టిందిన అభిప్రాయం నిజమే కావచ్చు. ఎందుకంటే, కోరిన దంత ఏ దేశానికీ దక్కదు, కాని వేర్పిన్న దన్నుకున్న విశాలా నిస్పృహ అంశన్న యీ ప్రజా మోదం కాశ్మీరాభిప్రాయం కొంత నయం అని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. పైనాదురా కగ్రిమణపట్ల పాకిస్తాన్ వైఖరి, చైనాతో పాకిస్తాన్ సరిహద్దు సంధి కావించుకోడం కాశ్మీర్ సమస్య పరిష్కారాన్ని మరింత క్లిష్టంచేసినట్లు కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ సమస్య అపరిష్కృతంగా ఉండేటట్లయితే ఇండియాను జనవదలుకున్న సహాయం నిమిత్తం కెనడికి కాంగ్రెసు అమోదం లభించడం కష్టం అని వాషింగ్టన్ లో వినిపిస్తున్న వదంతుల్ని గురించి ప్రస్తావించగా శ్రీ నెహ్రూ సమీ వ్యాఖ్యానించదలచలేదని న్యూయార్క్ టైమ్స్ విలేఖరి వ్రాశాడు. కాశ్మీర్ సమస్య తలపొట్టిగానే ఉంటున్నది కాబట్టి తాను పూర్తిగా అమోదించకపోయినా పాశ్చాత్య మిత్ర దేశాలు సమస్య పరిష్కార పద్ధతుల్ని ఆలోచించి సాయపడాల్సింది గా శ్రీ నెహ్రూ సూచించినట్లు ఆ విలేఖరి వ్రాశాడు.

పైనా ఉపద్రవాన్ని తట్టుకొనేందుకు తక్షణావసరాలను స్వల్ప వ్యవధి సహాయంగాను ఆ అవసరాలను భారత దేశం వ్యయంగా ఉత్పత్తి చేసుకొని తీర్చుకోగలిగేటు దీర్ఘకాల సహాయంగాను అమెరికా ఇండియాను ఉత్తమమైన దేశోడు కాన్పించవచ్చునని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. ఈ ఆయుధ సహాయంవలనే భారతదేశ చతుర్ధ పంచవర్ష ప్రణాళిక నిమిత్తం రష్యా నుండి సహాయం కోరుతున్నామని ఇవ్వబడుతుందనే ఆశిస్తున్నామని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

భారత ప్రభుత్వ తటస్థ నీతివల్ల పూర్తి విశ్వాసాన్ని శ్రీ నెహ్రూ పునః ధృవపరిచారు.

సరిహద్దు సమస్యలో తీవ్రత ఉన్నప్పటికీ పైనా మళ్లీ దాడిచేస్తుందని తాను సందేహించడంలేదని కూడా శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

### బొగ్గు ధర హెచ్చింపునకు ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రభుత్వం బొగ్గు ధరను పెంచడానికి ఆలోచిస్తున్నదని గనుల ఇంధన తైలశాఖ మంత్రి శ్రీ కె.డి- మాలవీయ నేడు లోకసభలో తెలిపారు.

### కేంద్ర సంగీత సలహా బోర్డు

శ్రీ విస్సా అప్పారావు సభ్యులుగా నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

రేడియో సమాచార మంత్రిత్వశాఖకు అనుబంధంగా ఉండే కేంద్ర సంగీత సలహా బోర్డులో అయిదుగురు పెద్దలు రెండు సంవత్సరాలపాటు సభ్యులుగా నియమితులయ్యారు.

వారి పేర్లు ఇవి:

శ్రీ విస్సా అప్పారావు (గుంటూరు), శ్రీ వి. సుబ్బారావు (మైసూరు పరిశుద్ధత్వ వ్యవసాయశాఖ రిటైర్డు (డిప్యూటీ డైరెక్టరు), శ్రీ రాయ్ కృష్ణదాస్ (వారణాసిలోని కాశీ హిందూ విశ్వవిద్యాలయం కాలూరు భారత కళాభవన్ గౌరవ డైరెక్టర్) శ్రీ ఆప్పా పాపట్ ముఖాందాస్ (పూనా), శ్రీ పాండ్. యోగ వరదింహమ్ (మైసూరు).

సంగీత కార్యక్రమాలను రూపొందించే విషయంలో ఈ బోర్డు రేడియో సమాచార మంత్రిత్వశాఖకు సలహాలు ఇస్తుంది.

### గొట్టాలద్వారా బొగ్గు రవాణా

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

గొట్టాలద్వారా బొగ్గు రవాణా పద్ధతిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు గనులు ఇంధనశాఖ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కొడ్డ తిమ్మయ్య నేడు లోకసభలో చెప్పారు.

అమెరికా మున్నగు దేశాలలో బొగ్గు సరఫరాకు పైపుగొట్టాలు వాడబడుతున్న విషయం తెలుసునని అయితే యీ విధానం మన దేశానికి అనుకూలంగా ఉంటుందా లేదా తేల్చవలసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

## ఉత్పలకు సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 17

"ఉత్పలమాల" గ్రంథాన్ని వ్రాసి బాలసాహిత్యంలో రాష్ట్ర ప్రభుత్వ అవార్డును కేంద్ర ప్రభుత్వంనుండి మెరిటు సర్టిఫికెట్ ను పొందిన తెలుగుపండితులుకవి శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులకు శేటిఉదయం సికింద్రాబాద్ లోని కళాసిగూడా హైస్కూలులో పలువురు సువముగా సన్మానించారు.

పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ డైరెక్టర్ డా. వి-వి- వామన్ రావు శ్రీ సత్యనారాయణాచార్యకు నుదుట తిలకాన్ని దిద్దారు. సికింద్రాబాద్ ప్రభుత్వ హైస్కూలు తరపున పెండి పత్రం బహూకరించబడింది. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సికింద్రాబాద్ విభాగం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి శ్రీ వి-వి- రాఘవాచారి ఎం-ఎల్-సి- అధ్యక్షత వహించారు.

డాక్టర్ వామన్ రావు శ్రీ సత్యనారాయణాచార్యుల సాహిత్యవిశిష్ట విశేషాలు వివరించి వీరు అధికముగా బాలసాహిత్యాన్ని సృష్టించాలని కోరారు- తమకు వీరు తెలుగు భాషా గురువులని తెలుగుభాష మాధుర్యాన్ని వీరిమంత గ్రహించామన్నారు వామన్ రావుగారు. ఉపాధ్యాయులంతా వీరివలె విశేషాలు అలవరచుకోవాలని సలహా ఇచ్చారు.

డాక్టర్ దివాకర్ల వేంకటావధాని "ఉత్పలమాల" ను గూర్చి మాట్లాడారు. ఇది చిన్నపిల్లలకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇంకా శ్రీయుతులు బి- టి- పూర్ణాచార్య, సి-రామయ్య, ఎస్- బి- అనంతరావు తదితరులు మాట్లాడారు.

### పాలస్తీనా శరణార్థులకు చక్కెర విరాళం

బీరుట్, ఏప్రిల్ 17

పాలస్తీనా కాందిశీకుల సహాయార్థం భారత ప్రభుత్వపు విరాళముగా భారత రాయబారి శ్రీ ఐ.ఎస్. ఝా ప్రస్తుత 248 టన్నులకు పైగా చక్కెరను ఐక్యరాజ్యసమితి సహాయ కార్యక్రమాల డైరెక్టర్ జనరల్ జాన్. కాన్. దేవినకు అందజేశారు.

ఈ చక్కెర విలువ 2 లక్షలు దాటాలు ఉంటుంది.

ఎస్. ఎస్. విశ్వనుధాను నౌకలో 2400 బస్తాల చక్కెర ఇటీవలనే బీరుట్ చేరింది. గత 18 సంవత్సరాలుగా భారతదేశం మమూలు 269510 డాలర్ల విలువగలధాన్యాన్ని పాలస్తీనా శరణార్థులసహాయార్థం అందించింది.

## లావోస్ పై చైనా శ్రద్ధ

### అమెరికా సామ్రాజ్య వాదతత్వమే ప్రస్తుత పరిస్థితికి హేతువని ప్రకటన

పెకింగ్, ఏప్రిల్ 17

లావోస్ వ్యవహారములపై రష్యా-బ్రిటన్లు సత్వరము సంప్రదింపులు ప్రారంభించాలనిరాక న్యూనిస్టు చైనా ఒక ప్రకటనద్వారా కోరింది.

లావోస్ పరిస్థితి ఇంకా విషమిస్తే 14 రాజ్యాల జెనీవాసమావేశపు సహాధ్యక్ష రాజ్యాలు పోలాండ్ రష్యా, బ్రిటన్లు తిరిగి జెనీవా సమావేశము ఏర్పాటు చేయాల్సివస్తుందని చైనా సూచించింది.

లావోస్ పరిస్థితి చాలా తీవ్రంగా తయారైందని ఇదంతా కేవలము అమెరికా సామ్రాజ్యవాద తత్వపు పరిణామమేనని చైనా ఆరోపించింది. లావోసులో అమెరికా రాజకీయహత్యలు చేయిస్తున్నట్లు కూడా చైనా ఆరోపించింది.

భారీయుద్ధ నౌకలు బంపి తటస్థదేశాల మీదుగుతో ఫాథెట్ లావో దళాలమీద యుద్ధానికి పురికొల్పుతున్నద కూడా చైనా అమెరికాను విమర్శించింది. ఈ చర్యలన్నీ జెనీవాఒప్పందాలకు విరుద్ధమే కాక లావోస్ తటస్థస్థితిని భగ్నపరిచి తీవ్ర పరిస్థితిని సృష్టిస్తున్నట్లు చైనా తన ప్రకటనలో పేర్కొన్నది.

లావోసును చివరకు అమెరికా కంట్రోల్ లో ఉంచుకోడానికి అమెరికా ఎత్తులు వేస్తున్నట్లు చైనా ఆరోపించింది.

### కేంద్రవేర్ హౌసింగ్ కార్పొరేషన్

డైరెక్టర్ల బోర్డు ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. వెంకటసుబ్బయ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డును కాలక్రమపద్ధతిలో పునర్నిర్మించింది.

కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వి శంకర్ ఇప్పుడు కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడుగా నామినేట్ చేయబడ్డారు. ఆంధ్రప్రదేశ్ నుండి తొలి సహకార కయిన శ్రీ పి. వెంకట సుబ్బయ్య ఉపాధ్యక్షులుగా ఉంటారు.

పునర్నిర్మాణం జరిగిన బోర్డులో 11 గురు డైరెక్టర్లుంటారు వీరంతా వ్యవసాయ బ్యాంకింగ్ పరిశ్రమలకు చెందినవారు.

### నహార్ కాటియాలో ముడినూనె కర్మాగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఆయిల్ ఇండియా లిమిటెడ్ యొక్క నహార్ కాటియాలోని నూనె కర్మాగారం ఉత్పత్తిని ప్రారంభించినదని గనులు ఇంధనశాఖ మంత్రి కె-డి- మాలవీయ నేడు లోకసభలో పి-సి- కాకువారు తెలిపారు.

ఇది రోజుకు 8 వేల బీరల్ బీటర్ల ముడినూనెను ఉత్పత్తి చేస్తుంది- ఈ కర్మాగారం రు- 186 లక్షల ఖర్చులో ఏర్పాటుచేయబడింది.

యంలో కొందరు కార్యకర్తలు ఉత్సాహపరులు మొన్న సమావేశమై వచ్చేనెలలోకిసాన్ సమ్మేళనం ఏర్పాటు చేయవిశ్వయించారు. మొన్న జరిగిన యీసమావేశానికి శ్రీ ప్రభాకర రెడ్డి అధ్యక్షత వహించారు. సమ్మేళన సందర్భములో అఖిల సంఘమే ఏర్పాటు చేయుటకై యీ క్రిందివారు కన్వీనర్లుగా నియమితులయినారు. వారిపేర్లు యివి: శ్రీ యుతులు ప్రభాకర రెడ్డి, యు. కామేశ్వరరావు అమరరెడ్డి, జి. చెన్నారెడ్డి, సుబ్బారావు ఇస్ ప్రభృతులు.

### విద్యా మంత్రాంగంలో పొదుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పొదుపు చర్యగా విద్యామంత్రాంగంలో నలుబది పదవులు తగ్గించబడినవని ఇందువల్ల 1968-64 లో రు. 194724 పొదుపు సాధ్యంకాగలదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె-ఎల్- శ్రీమాలి నేడు లోకసభలో తెలిపారు.

### మన దేశంలోని ఐ.సి.ఎస్. అధికారులు

రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 17

భారతదేశంలో ప్రస్తుతం 200 మందివరకూ ఐ. సి. ఎస్. అధికారులు ఉన్నారు. వారిలో చిట్టచివర అధికారి శ్రీ ఎం.గోపాలమీనన్ 1973లో రిటైర్ అవుతారు. అంతకుపూర్వము ఒక యేడాదిముందుగా అంటే 1972 వాటికి దేశంలో అర్హులు ఐ. సి. ఎస్. అధికారులుంటారు.

నేడిక్కడ సమాచారాన్ని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ విలేఖరులతో ముచ్చటిస్తూ తెలిపారు. శ్రీ పాయ్ కూడా ఐ. సి. ఎస్. అధికారియే.

ఇప్పుడున్న ఐ. సి. ఎస్. అధికారులలో యిద్దరు ఇంగ్లీషువారున్నారు, కాంలో ఒకరు జె. పి. ఎల్. గ్రీవ్ ఆంధ్రప్రదేశ్ రిపబ్లిక్ లోనున్నారు. మరొకరు ఇన్సిన్ ఫార్టా పంజాబులో ఉన్నారు.

ఐ. సి. ఎస్. అధికారిగా మొట్టమొదట ఎన్నికయిన భారతీయుడు శ్రీ మరేంద్రనాథ్ వెర్మా. ఆయనే ఉర్వాత కాంగ్రెసుకార్యదర్శియయ్యారు కూడా. శ్రీ మరేంద్రనాథ్ వెర్మా ఐ. సి. ఎస్. అధికారిగా రిటైరయిన వెంటనే ఆయన జనన తేదీ విషయమై యేదోలోపం ఉన్నందున సర్వీసునుండి తొలగింపబడ్డారు.

### మరో 131 మంది భారత యుద్ధఖైదీల అప్పగింత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పైనా రెండవ దఫాగా విడుదల చేస్తున్న భారతీయ యుద్ధఖైదీలను వెహాలోని రోహాన్ పరిహద్దు విభాగములో నిటూరు ఉత్తరముగా ఒక చోట యీవేళ ఉదయం వర్షగించడం జరిగింది. యీ రెండవ జట్టులో 181 మంది సైనికసిబ్బంది ఉన్నారు. వీరు యీవేళ ఉదయం 10 గంటలకు నిటూరు చేరుకొన్నారు.

ఈ జట్టులో ఇద్దరు ఆఫీసర్లు, ఎనిమిది మంది జూనియర్ కమిషన్డు ఆఫీసర్లున్నారు. మిగతా 21 మంది ఇతర హోదాలు వెదినవారు.

ఈ ఆఫీసర్ల పేర్లుఇవి:- నిఖ్ రెజిమెంటుకు చెందిన కెప్టెన్ ఐ. జె. కుమార్, సైనిక వైద్యదళానికిచెందిన లెఫ్టినెంట్ ఎస్. సి. సోనీ, ఇతరుల పేర్ల జాబితా ఇంకా అందలేదు.

++

### ధరలు అదుపులో లేవడానికి చర్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

జీవితావసర వస్తువుల ధరల అదుపులో ఉంచేందుకు పోలీసు అధికారులు వివిధ వ్యాపార కేంద్రాలు దుకాణాలకు వెళ్లి ధరల కంట్రోలు ఉత్తర్వుల భంగకరముగా వ్యవహరించిన 28 మంది వ్యాపారస్తులపై కేసులు నమోదు చేశారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి హెచ్చరిక

### వ్యవసాయోత్పత్తిని హెచ్చించాలి

శ్రీ సుబ్బారాయణ సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 17

వ్యవసాయ ఉత్పత్తిలో వేగగతిని సాధించడంపైనే సమతాభివృద్ధి భవిష్యత్తు ఆధారపడి ఉన్నదనడంలో సందేహంలేదని ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ సుబ్బారాయణ అభిప్రాయపడినారు.

సమతాభివృద్ధి ప్లాను సంబంధిత్ రాజ్ లేక గ్రామ శాంటర్ దళం అనే పేరుతెచ్చిన ఎకరపు ఫలసాయాన్ని అది ఆహార పంటలైనా లేక వాణిజ్య పంటలైనా పెంచాలి అని వీరు సూచించారు- రాజేంద్రనగరంలో భారతీయ మోడ్యోగ విద్యాలయ ఓరియంటేషన్ స్టడీసెంటరు, పశ్చిమాంధ్ర శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందే అభ్యర్థులు మరియు అధ్యాపకుల సమావేశంలో పాల్గొంటూ సమతాభివృద్ధి ఉద్యమం పంచాయత్ రాజ్ వ్యవస్థలు వ్యవసాయోత్పత్తి హెచ్చింపును సాధించవలసినచో వారి ఉనికి నిరర్థకమేనని గ్రామసేవకులు వ్యవసాయ కార్యక్రమాల ఎక్కువశ్రద్ధతో అమలు జరుపాలని కోరారు శ్రీ సుబ్బారాయణ.

### బంగారు కంట్రోలు ఉత్తర్వు విప్లవాత్మకమైన చర్య అని సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఎంత ఉన్నతస్థితిలో ఉన్నవారైనా సరే అవినీతికిపాల్పడినా లేక ప్రభుత్వానికిచెల్లించవలసిన పన్నులుఎగవేయదలచినా వట్టిక్రియా చర్యతీసుకోబడుతుందని ఇట్టిఅక్రమాలుసహింపబడవని నేడు లోకసభలో కేంద్రఆర్థికమంత్రిమురార్జీదేశాయి హామీఇచ్చారు.

తమ మంత్రాంగపు వద్దుంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయి అల్వార్ హర్యాణి (కాం) ఉన్నతాధికార వర్గాలలోగల అవినీతిని నిర్మూలించడంలో విఫలమైనారని తమపై ఆరోపించారని కాని ఆ హర్యాణియే సిరాజుద్దీన్ అండ్ కంపెనీపైగల కేసును ఉపసంహరించవలసిందిగా కోరుతూ లేఖకాగితాలరని చెప్పారు. ఆ విధంగా లేఖకాగితాలయడం కప్పదిరెప్పడము కేదని కాదు ఈ విషయములో హర్యాణికోత్పత్తి లేకపోయాయని అన్నారు ఆర్థిక మంత్రి.

సిరాజుద్దీన్ కంపెనీపైగలకష్టమును కేసు కొట్టివేయదగినది కానందువలనే ఆకన్ని ఆకని ఉద్యోగం కొందర్ని అరెస్టు చేయవలసి వచ్చిందన్నారు ఆర్థికమంత్రి. అవినీతి నిర్మూలించవలసినదనే సభ్యుల అభిప్రాయముతో పరిపూర్ణంగా అవినీతినిరూపి అతిగా చెప్పవద్దని గోరంత దానిని కొండంతగా చేయవలదని కోరారు. కేవలం అధికారులవల్లనే పెరగదని ఇతరులు గూడదర్శిన్యాన్ని ఇతరులకర్ప అంచూపి అధికారుల అవినీతి పాల్పడేలా చేస్తారని అంతం ఇచ్చినవారు వుచ్చుకున్నారు ఉత్తరయులు దోషులే వని ఆ న్నారు ఆర్థిక మంత్రి. ఆర్థికమంత్రి సమాధానం తన్నాత ఆర్థిక మంత్రాంగపు వద్దుబు ఆమోదించబడినది. లోకసభ పార్లమెంటు యొక్క ఉభయ సభలు మరియు ఉపాధ్యక్షుని సెక్రెటేరియట్ వద్దుబు ఎట్టి చర్యలేకుండానే ఆమోదించింది. కొన్ని రాష్ట్రాలు రిజర్వుబ్యాంకు నుండి ఓవర్ డ్రాచేస్తున్నాయని కాని విధుల కొరత ఉండటువల్ల ఆ విధముగా జరుగుతున్నదని ఆర్థికమంత్రి తెలిపారు. దేశాయి బంగారు కంట్రోలు ఉత్తర్వుల సమర్థించారు. ప్రభుత్వము తిరిగి 22 వన్నెబంగారు వగల తేయడానికి అనుమతిస్తుందని ఎవరు కలలో గూడా ఊహించరాదన్నారు. ఇకముందు 14 వన్నె బంగారము ఐదు లక్షలకు మిగిలిన వన్నె బంగారు వగలన్నీ తేయుమనిగూడా కోరవద్దన్నారు వీరు- బంగారపు దిగుమతిని తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు- స్వర్ణకారుల పరిస్థితి విచారాన్ని వ్యక్తంచేస్తూ ఇది విప్లవాత్మకతర్య అని అంటువల్ల సమాజంలో కొందరు జాతీయత తప్పదన్నారు- వస్త్రపరిశ్రమలు పెరుగుతున్నాయనడం పరిశీలనన్నారు- 1957-58 లో మొత్తం వస్త్ర ఆదాయాలు రు- 477 కోట్లుండగా 1961-62 లో వస్త్ర ఆదాయాలు మొత్తం రు. 544 కోట్లుండెనని ఇచ్చారు- 149 కోట్లకు తగ్గినవని దేశాయి చెప్పారు.

### రోషన్ ఖానమ్ కేసు

హైదరాబాద్, ఏప్రిల్ 17

రోషన్ ఖానమ్ అపహరణ కేసులోని అయిదుగురు నిందితులలో నలుగురు ఈ కేసుపై కోర్టు ట్రాన్స్ఫర్ కొరకు దరఖాస్తు పెట్టుకోవడానికి మూసురోజు గడువు ఇచ్చారు. కేసును ఏప్రిల్ 22 వరకు వాయిదా వేశారు.

### ఇద్దరు ఐ. ఎ. ఎస్; ఆఫీసర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐ- ఎ.ఎస్- ఆఫీసర్లు ఇద్దరు కేంద్రప్రభుత్వ సర్వీస్ నుండి తక్కరలో రాష్ట్ర సర్వీసులో చేరగలరు. వారిలో వి- కె- రావు జూనియర్ లోను శ్రీ హనుమంతు అలైలు రాష్ట్ర సర్వీసులో చేరుతారు.

## అరబ్ ఫెడరేషన్ ఏర్పాటు ఒప్పందం

### యెమెన్, అల్జీరియాలుకూడా చేరే అవకాశం ఉన్నదట

కైరో, ఏప్రిల్ 17

ఈజిప్టు, సిరియా, ఇరాక్ల ఫెడరేషన్ ఏర్పాటును ప్రకటిస్తూ నేటి ఉదయం ఇక్కడి కర్చేభవనంలో ఒప్పందంమీద సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందంద్వారా ఫెడరల్ అసెంబ్లీనుండి ముగ్గురు ప్రాంతీయ ఉపాధ్యక్షులు ఎన్నుకోబడుతారు. ఆ ముగ్గురూ రాజకీయ సైనిక విదేశాంగ వ్యవహారాలకు బాధ్యత వహించే ఒక అధ్యక్షుని ఎన్నుకుంటారు.

నేడు సంతకాలు జరిగిన ఈజిప్టు, సిరియా, ఇరాక్ల ఫెడరేషన్ రాజ్యమంటు 32 కోటిలుంది. ఈ రాజ్యమంటుమీద ప్రెసిడెంటు గమాల్ అబ్దెల్ నాసర్ (ఈజిప్టు), మేజర్ జనరల్ లాలీ అమీన్ (సిరియా జాతీయ విప్లవకుండలి అధ్యక్షుడు), బ్రిగేడియర్ అహ్మద్ హసన్ బాకర్ (ఇరాక్ ప్రధాని) సంతకాలు చేశారు.

### యెమెన్, అల్జీరియాలు కూడా చేరే సూచన

నేటి ఉదయం ఒక ప్రకటనద్వారా ఏర్పాటైన అరబ్ ఫెడరేషన్ లో యెమెన్ కూడా చేరవచ్చునని యెమెన్ అధ్యక్షుడు ఆబ్దుల్లా సలాల్ ఒక ప్రకటన చేసినట్లు వాహారేడియో వెల్లడించింది. యెమెన్ అనంతరం అల్జీరియా కూడా అరబ్ ఫెడరేషన్ లో చేరవచ్చునని యీ రేడియో ప్రసారంద్వారా తెలుస్తున్నది. అరబ్ ఫెడరేషన్ ఏర్పాటువల్ల పార్టు సూచకంగా నేడు సానాలో ప్రదర్శనలు సాగాయి.

### పంచదారధర పెరుగుదల

హైదరాబాద్, ఏప్రిల్ 17

పరిశదారా చిల్లర మరియు టోకు ధరలు హైదరాబాద్ సికింద్రాబాదు నగరాలలో పెరుగడమువల్ల ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతున్నది.

పంచదార కిలో రు- 1-31 న-పైసలు- 1-కిలో న. పై. ల చొప్పున అమ్మబడుతున్నదట. సుగర్ ఫ్యాక్టరీ అధికారులుహూరుకిలోకు బస్తాను రు 125కు దుకాణదార్లకు సరఫరా చేస్తున్నారు. డీలర్లకు రిలేటుగూడ ఇస్తున్నారు.

### టి పెటులో చైనా సైన్యాల మోహరింపు

డైలీ టెలిగ్రాఫు వార్త

లండన్, ఏప్రిల్ 17

టిబెటులో చైనా సైన్యాన్ని కేంద్రీకరిస్తున్న వార్తలు గాంగ్టాక్ నిష్కాంతకు చేరుతున్నాయని దక్షిణ మరియు ఆగ్నేయముగా చైనా తన సైన్యాల పెంచుతున్నదని డైలీ టెలిగ్రాఫ్ లో వార్త ప్రచురిత అయింది. చుంబీలోయను చైనీయులు తమ కేంద్రంగా సైన్యాన్ని కేంద్రీకరిస్తూ వాడుకుంటున్నారట. చుంబీలోయ వ్యత్తులో సిక్కిం భూటాన్ కొరకయి చైనా భారత దేశముతో పోరాడే అవకాశము కల్పించవున్న సైన్యాన్ని కేంద్రీకరించడం ద్వారా ఈ రెండు చిన్న రాజ్యాల అస్థిమిత స్థితిలో చైనా ఉంచదలుస్తున్నదని ఈ పత్రిక వ్రాస్తున్నది.

### కొబ్బరినూనె-కాటి నూనె దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

అమురము, అవిసెనూనెను ఎగుమతి చేస్తున్నవారికి కొబ్బరినూనె, కాటినూనె దిగుమతికి లైసెన్సులు మంజూరు చేయాలని నిర్ణయించట మైందని దిగుమతివ్యాపార కంట్రోలు ప్రకటనలో తెలుపబడింది.

అముర్నాన్ని ఎగుమతిచేసేవారు ఎగుమతి చేస్తున్నదానిని విలువలో 10 శాతం వరకు కొబ్బరినూనె, కాటినూనెను లైసెన్సులను పొందగలరు.

## రాష్ట్రంలో రెండు యంత్ర పరికరాల ఫ్యాక్టరీల ఏర్పాటు

### ఒకటి ప్రభుత్వ రంగంలో మరోటి ప్రయివేటు రంగంలో స్థాపించబడే సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 17

హైదరాబాదులో పబ్లిక్ రంగంలో స్థాపించబడనున్న యంత్రపరికరాల ఫ్యాక్టరీకి స్థలసేకరణ నిమిత్తము బెంగుళూరు, హిందూస్థాన్ యంత్రాల ఫ్యాక్టరీకిచెందిన అధికారి శ్రీ మాధులా ఏప్రిల్ 22 వ తేదీన యిక్కడికి రానున్నారు.

దేశములో స్థాపించబడుతున్న యంత్రపరికరాల ఫ్యాక్టరీలలో ఇది ఐదవది. దీనికయి కోట్లహాయలు ఖర్చవుతుంది. బెంగుళూరులోని రెండుయంత్రపరికరాల కర్మాగారాలున్నాయి, మరోటి కేరళలో, వాల్గోటి యు.పి. లో ఉన్నాయి. ఐదవది హైదరాబాదులో స్థాపించబడబోతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ లోనే మరో యంత్రపరికరాల కర్మాగారం స్థాపించబడనున్నదని యీ కర్మాగారము ప్రయివేటు రంగములో ఏర్పాటవుతుందనీ కూడా తెలుస్తున్నది. ఈ ప్రయివేటు కర్మాగారంస్థాపనకు ఆంధ్రప్రదేశ్ లో స్థలం అభిస్తుందేమో పరిశీలించేందుకు ఏప్రిల్ 22వనే అమెరికా నిపుణుల బృందం ఒకటి హైదరాబాదు రానున్నది.

### హయిద్రాబాదులో కిసాన్ సమ్మేళనం

వచ్చేనెలలో జరుపనిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 17

మలక్ పేటలోని హయాత్ బగర్ మార్కెటింగ్ సొసైటీశాఖ ఆధ్వర్యం

## ఇండో - పాకిస్తాన్ చర్చలు

21 న కరాచీకి భారత ప్రతినిధివర్గ ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కాశ్మీర్ భారత అనుబంధ రాష్ట్రమని ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య ఈనెల 23 నుండి కరాచీలో జరిగే చర్చలు ప్రారంభమవుతాయి. కేంద్ర రైల్వేశాఖ మంత్రి వర్దాన్ సింగ్ నాయకత్వంలో భారత ప్రతినిధివర్గం ఈనెల 21 న కరాచీకి బయలుదేరుతుంది.

## కాంగోలో సమితి కావించిన వ్యయం

అక్రమమని రష్యా అభిప్రాయం

న్యూయార్క్, ఏప్రిల్ 17

కాంగోలో అత్యవసర సమితి సేవల నిర్వహణకుగాను అయిన ఖర్చుకు కాంగో ప్రభుత్వం ఇవ్వబోనని రష్యా ప్రకటించి స్పష్టపరిచింది.

అత్యవసర సమితిలోని రష్యా ప్రతినిధి కొలాయి ఫెడొరెంకో యీ అంశాన్ని పునఃప్రకటించాడు. కాంగో సమస్య కేవలం సామ్రాజ్యాధిపత్య రాజ్యాల సూచనంగానే ఏర్పడ్డదైంది కాబట్టి అరాజ్యాలే ఖర్చు భరించాలని రష్యా భావించింది.

అత్యవసర సమితి విశేషకులు ఫెడరెంకోకు జవాబిచ్చిన విందు పరదర్శముగా అతడు పైప్రకటనచేస్తూ అమెరికా, బెల్జియం, ఇటలీ తదితర వాయవ్యరక్షణ పాక్టో రాజ్యాలు, ఇజ్రాయిల్ సమితి పతాకాధ్యాయలలో వివిధ కాంగో అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకుంటున్నాయన్నాడు. పైగా భద్రతా సంఘం అభిప్రాయాలు కాదని కాంగోలో సమితి సేవల్ని నిర్వహించిందని కాగా సమితి కర్యలు అక్రమమని ఆ రెండు చర్చల ఖర్చును రష్యా ఏమాత్రం భరించదలుచుకోదంటేదని ఫెడరెంకో తెలిపాడు.

.....

## ఢిల్లీకి సిక్కిం మనోరాజకుమార్ చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

సిక్కిమ్ మహారాజకుమారుడు తన కార్యతో ఒక్క ఢిల్లీ చేరినాడు. ఢిల్లీలో ఆతడు ప్రభాన మంత్రితో పైబాబారు సిక్కిం పరిపాలనలో భారీ యెత్తున పనులు కేంద్రీకరించిన పరిస్థితినిగురించి ప్రధానముగా చర్చించవచ్చునని తెలుస్తున్నది.


3 వారం
బసంత్ నటరాజ్ లో
అవకాశ
3 ఆటలు
ఆటలు: 2-0, 6-0, 9-45.

నేటి రాత్రి
ఎం. వి. ఎస్.
భూ కైలాస్
(క్రొత్త ప్రింటు)
తాళ్ళ వాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, నరోజ.
కమల్
దాదర్ మార్కెట్, హైదరాబాద్
ఆటలు: 6.00, 9.30.

నేడే 6-15 గంటకు
విడుదల
భక్తజయదేవ
తాళ్ళ వాగేశ్వరరావు, అంజలి, రేలంగి, సూర్యకాంతి.
నూర్ మహల్
అంబర్ పేట.
ఆటలు: 6.15, 9.45.


లోకల్ నం: 21 బస్సు నడుపు రా 7.42 శ్రీనగర్ 8.12 రా 1.4 మొ: 2-37 వరకు (శాలివాహన శకము : 33-1-1858) 18.4.1988 గురువారం

"తరమయ్యిరువది నాలుగు వరనాథా యతరంబునకు నెయ్యెడల తరభావము లేదయ్యతరము విలాసములు సూవె తరతత్త్వమ్మల్."

—భారతము (శాంతి)

# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 ఏప్రిల్ 1988

గురువారము

## పాకిస్తాని విదేశాంగ మంత్రి ప్రసంగము

—(o)—

కరాచీ విశ్వవిద్యాలయ అంతర్జాతీయ సంబంధాల సంఘపు విందులో పాకిస్తాన్ విదేశాంగ శాఖ మంత్రి జుల్ ఫెఖార్ భుటో మాట్లాడిన మాటలు కొత్తగా లేదప్పటికిని అవి ప్రతిమించి రాగానపడినట్లు మాత్రము చెప్పవచ్చును, భారత దేశము యెదుర్కొంటున్న సమస్యలను, యిబ్బందులను తన స్వార్థముకొరకు వినియోగించుకొనుటకు ప్రయత్నించుట పాకిస్తాన్‌కు మొదటి నుంచి అలవాటు; యిటీవలి చరిత్రలో యిందుకు నిదర్శనముగా గోవా విముక్తిని, కమ్యూనిస్టు చైనాదురాక్రమణను పేర్కొనవచ్చును. భారతదేశము గోవా నుండి పోర్చుగీసు సామ్రాజ్యవాదులను తరిమివేసినపుడు పాకిస్తాన్ తన కొంప మునిగినట్లు గోలచేసినది. అప్పుడు మన దేశానికి వ్యతిరేకముగా కొన్ని పాశ్చాత్య రాజ్యాల యందు చెలరేగిన దురభిప్రాయాలను వినియోగించుకొని కాశ్మీర్‌ను కబళించడానికి పాకిస్తాన్ ఉవ్విళ్ళూరింది. కాని ఆ దుష్టయత్నాలు యెంత మాత్రమును ఫలించలేదు; పాకిస్తాన్ సైనిక నియంతలకు ఆవాడు తీవ్రమైన అంగభంగము కలిగినది. ఇక యిప్పుడు కమ్యూనిస్టు చైనాదురాక్రమణను అనువుగా ఉపయోగించుకొని భారతదేశమును యిరుకునపెట్టి కాశ్మీర్ భూభాగమును స్వాహా చేయవలెనని పాకిస్తాన్ పగటి కలలు కంటున్నది.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి విందు ప్రసంగ కథనము ప్రకారము కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి యిది చాల మంచి సమయమట! ఈ అవకాశాన్ని అనగా భారతదేశము కమ్యూనిస్టు చైనానుండియెదుర్కొంటున్న ప్రమాదాన్ని కాశ్మీర్ సమస్య పరిష్కారము కొరకు వినియోగించుకొనకపోయినచో అది యిరువదవ శతాబ్దపు యొక్క ఘోరమైన 'విపరీతాంతము' కాగలదట. కమ్యూనిస్టు చైనా దురాక్రమణను యెదుర్కొనుటకొరకు భారతదేశానికి సైనిక సహాయాన్ని చేయుచున్న పాశ్చాత్య రాజ్యాలకు బెదరింపు రూపమున పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఒక సలహాను గూడా అందించివాడు. పాకిస్తాన్ కోరిన విధముగా కాశ్మీర్ సమస్య పరిష్కారమునకు భారత దేశము ఒప్పుకున్న పక్షములోనే పాశ్చాత్య రాజ్యాలు సైనిక సహాయమును యీయవలెనని జుల్ ఫెఖార్ అభిప్రాయపడినాడు. ఇట్టి పరతుమీద సైనిక సహాయముచేసి పాశ్చాత్యరాజ్యాలు భారతదేశమును లొంగదీసి కాశ్మీర్‌లో తమకు పట్టాభిషేకము చేయకపోయినచో యీ పాకిస్తాన్ సైనిక నియంతలు సైనిక సంధులనుండి సభ్యత్వమును విరమించుకొనగలరట! కాశ్మీర్ తమకు ధారాదత్తము కాకుండానే భారత దేశానికి పాశ్చాత్య రాజ్యాల సైనిక సహాయము కొనసాగినచో పాకిస్తాన్ సైనిక నియంతలు ప్రపంచాన్ని తలక్రిందులు చేయగలరను భావాన్ని గూడా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి విందు మైకముతో వెల్లడించినాడు.

ఈ నెల చివరి వారములోనే కరాచీలో ఉభయ దేశాల ప్రతినిధివర్గాలమధ్య కాశ్మీర్ తదితర సమస్యలనుగురించి శాంతియుత చర్చలు అయిదవమారు జరుగనున్నవి గదా యింతలోనే పాకిస్తాన్ విదేశాంగ మంత్రి యీ ఉన్మత్త ప్రలాపాలను యెందుకు చేయవలసి వచ్చినదని ఆశ్చర్యపడెడివారు లేకపోలేదు. కాని యిందులో ఆశ్చర్యపడవలసినది యేమియును లేదు. ఇంతకు ముందు ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు పాల్గొన్న వాల్గు సమావేశాలను భగ్నము చేయడానికి పాకిస్తాన్ ఒకపథకముప్రకారము పనిచేసినది. గడచినసారి కలకత్తాలో నాలుగవ సమావేశము జరుగడానికి ముందు కమ్యూనిస్టు చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది. ఈ ఒప్పందము కలకత్తా చర్చలను భగ్నము చేయగలదని అమెరికా, బ్రిటన్‌లు సైతము ఆందోళన చెంది ఆగ్రహపడినవి. ఇక యిప్పుడు కరాచీలో జరుగనున్న అయిదవ సమావేశాన్ని భగ్నపరచడానికి, మన దేశాన్ని మరియు పాశ్చాత్య రాజ్యాలను భయపెట్టి బెదిరించడానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి విందు ప్రసంగము ఉద్దేశించబడినది. అయితే యీ బూకరింపులకు భారత దేశము బెదరిపోదు; కాశ్మీర్ సార్వభౌమాధికారము విషయములో యెట్టి బేరసారాలకైనా భారతదేశము అంగీకరించదు.

## వనపర్తి సమితి కార్యాలయం

రాజారామేశ్వరరావుచే భూమి విరాళం

(మా. వి.)

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 16

పార్లమెంటుసభ్యులు వనపర్తి రాజారామేశ్వరరావు వనపర్తి సమితి కార్యాలయ భవన నిర్మాణ నిమిత్తం కనిసము ఉన్నర ఎకరాల భూమిని వనపర్తి స్థానికమున విరాళముగా యిచ్చినట్లు తెలుస్తున్నది.

మహబూబ్‌నగరము లో గల్ లైబ్రరీ అధ్యక్షుడు తరపునుండి జానంపేట, వనపర్తి, గార్లపేట, నారాయణపేట, ఇబ్రహీంబాద్ దేవరకద్ర, ధన్వాడపూర్ గ్రామాలలో పుస్తకభాండాగారములు ఏర్పాటుచేయబడినవి.

వనపర్తి పట్టణమున విద్యుచ్ఛక్తి కొరతవల్ల ప్రజలు యిబ్బందులు పడుచున్నట్లు తెలుపబడుతున్నది.

మహబూబ్ నగరము జిల్లా మొత్తము జాలూ జాలీలో జనమాంది ఆరంభింపబడి త్వరితముగా అభివృద్ధి పూర్తి చేయుటకు ప్రయత్నించుచున్నారు. కొన్ని జాలూ జాలీలో డివిజన్ జనమాంది మూడ ఆరంభించబడింది.

# క్రీ. శ. 2000 నాటికి రెట్టింపు జనాభా

శాంతిస్థాపన తర్వాత ప్రధాన సమస్యగా కుటుంబనియంత్రణ చేపట్టనున్నదని హెచ్చరిక

వాషింగ్‌టన్, ఏప్రిల్ 17

వాషింగ్‌టన్‌లో పుట్టుకల రేటు తగ్గకపోతే, యీ శతాబ్దాంతానికి భారతదేశము జనాభా బహుశా రెట్టింపు భాగలదని అమెరికా జాతీయ సైన్సెస్ అకాడమీ అంచనా వేసింది.

భారతదేశములో అభివృద్ధి కార్యకలాపాలవల్ల పర్యవసించే తలసరి ఆదాయము పెరుగుతున్నప్పటికీ జనాభా పెరుగుదలవల్ల ఈ ఆదాయము పెరుగుదల వాయ్యాకుచాలకుండా పోతున్నట్లు అమెరికా సైన్సెస్ అకాడమీ తన నివేదికలో పేర్కొన్నది.

ప్రస్తుతం ప్రపంచ జనాభా 8 వేల మిలియన్‌లున్నది. క్రీస్తుశకం 2 వేల సంవత్సరమువాటికి ఈజనాభా రెట్టింపు అవుతుందట. కాబట్టి విస్తృత ప్రాతిపదికపై గర్భనిరోధ కార్యక్రమాలు అమలు పరచాలని అమెరికా అకాడమీ సూచిస్తున్నది. శాశ్వత ప్రశాంత సాధన తర్వాత ఈజనాభా పెంపుదల నిరోధాన్నిమించిన ప్రధాన సమస్య ఇకలేదనికూడా పేర్కొనబడింది.

ఇతరత్రా యోజనా నియంత్రణ కార్యక్రమాలు గట్టిగా అమలు జరుగనిపక్షంలో 25-30 సంవత్సరాలలో ఇండియా జనాభా 450 మిలియన్‌ల నుండి 600 మిలియన్‌లుగా తప్పదని అమెరికా అకాడమీ నివేదికలోఉంది. వ్యవసాయ నిపుణుల అంచనాలప్రకారం పాకిస్థాన్‌లో భారతదేశంలోని అహారోత్పత్తి రెట్టింపు అవుతుందని తెలుస్తున్నది. అలాగే వ్యవసాయేతర ఉత్పత్తులు కూడా రెట్టింపుకన్నకొంత ఎక్కువగానేఉండగలవని తెలుస్తున్నది. ఏమైనా జనాభాకన్న ఉత్పత్తుల అధిక్యంకొద్దిగా ఎక్కువగానే కొనసాగుతుంది. ఆర్థిక ప్రగతికి సంపూర్ణార్థిక స్వాతంత్ర్యానికి ఇండియా కాచిస్తున్న పోరాటంలో ఈ కొద్దిపాటి పెంపుదల ఏమీ కొట్టుకాలేదని అమెరికా అకాడమీ హెచ్చరించింది.

.....

## నగరంలోని రైలు వంతెనల బ్రిడ్జిల పునర్నిర్మాణం

రైల్వే అధికారులకు సమితి విజ్ఞప్తి

సికింద్రాబాదు, ఏప్రిల్ 17

సికింద్రాబాదు ప్రాంతానికి చెందిన మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ ఆర్. వి. అబ్బయ్య నిన్న చేసిన ఒక ప్రకటనలో రాజీవ్ గాంధీ, రైఫిల్ రేంజ్, మరి ఫెయిర్ పాంతాలలోని రైలు బ్రిడ్జిలపై అంటైలుమార్గం నిర్మించేందుకు ఈ బ్రిడ్జిలను పునర్నిర్మించడానికి పూనుకోవలసిందని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. జాలాజాలంక్రితం ఈబ్రిడ్జిలు నిర్మించబడ్డాయన్న వాస్తవం దృష్ట్యా వీటిని పునర్నిర్మించవలసినఅవసరతకు రైల్వే అధికారులకు సమస్త సైనికవిద్యాలేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంటైలుమార్గ నిర్మాణపథకము అమలుపరచే సమయములోనే నగర పరిసరాలలోని యీ రైలు వంతెనలను విస్తృతంచేసే కార్యక్రమాన్ని రైల్వేఅధికారులు నిర్వహించవచ్చునన్నారాయన. అంటైలుమార్గ నిర్మాణం పూర్తిఅయిన తర్వాతవీటిని విస్తరించటం కష్టతరం కాగలదని శ్రీ అబ్బయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు. రైల్వేఅధికారులు అంటైలు మార్గ నిర్మాణ పథకం అమలుకు తీసుకొనేముందు, నగరంలోని యీ రైలు బ్రిడ్జిలను వెడల్పుచేసే కార్యక్రమం చేపట్టేటట్లు చూడవలసినదని మున్సిపల్ కార్పొరేషన్ లధికారులను అభ్యర్థించారాయన.

## గోదావరీ ముఖద్వారం వద్దకనిపించిన నౌక జపాన్ వారిదట

హైదరాబాద్, ఏప్రిల్ 17

దక్షిణ విశాఖపట్నం ప్రాంతాల్లో గోదావరీనదీ ముఖద్వార సమీపాన సోమవారంనాడు సముద్రములో కనిపించిన నౌక జపాన్ వాణిజ్య నౌక అని నేడు స్పష్టపడవలసింది.

నేటి పత్రికల్లో యీ నౌక లైబాకాకు చెందిన అక్షరాలు కలిగిఉన్నదనీ లైబా నావికులున్నారనీ వార్త ప్రచురితమైంది.

కాస్త్రీ ప్రభుత్వము ఈ నౌకతో సంబంధం స్వీకరించని వారికులతో మాట్లాడగా నౌక జపానుదని బాగా పేరు "హో ఛురియా నా" అని తెలిసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వేమ తెలుపారు.

## పింఛను మొత్తాల పెంపుదల

ప్రస్తుతం పరిశీలనకు వాయిదా పడినట్లు శ్రీ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పింఛను బకాయిలకు సంబంధించి పింఛను మొత్తాల పెంపుదలను సంబంధించే విషయమై అంతరాయ పరిస్థితి తొలిగే వరకూ పరిశీలించడము వాయిదా వేయబడినట్లు పేరు లోక్ సభలో హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారు.

పింఛదార్లు తామే యీ సమస్య వాయిదా వేయబడాలని భావించారట. ప్రభుత్వము అనుమతించిన పరుయంలో యీ విషయం పరిశీలిస్తుందని శ్రీ శాస్త్రి అన్నారు.

పింఛనుదార్ల పిల్లలకు కూడా పర్వీసులోఉన్న వారిపిల్లలకిస్తున్నట్లే విద్యా సౌకర్యాలు కల్పించాల్సిందిగా రాష్ట్రాలకు వ్రాశారని శ్రీ లాల్ బహదూర్ వెల్లడించారు.

.....

## మలయా, సింగపూర్ లీసీకరణ

ఆర్థిక చర్చల వైఫల్యము

కౌలాలంపూర్, ఏప్రిల్ 17

మలయా, సింగపూర్‌ల లీసీకరణకు సంబంధించిన ప్రధానమైన ఆర్థిక వ్యవహారాల చర్చలు విఫలమైనట్లు యిక్కడ అరగంటలపాటు జరిగాయి. కాని అవి విఫలమైనట్లు ఒక మలయా ప్రతినిధి వెల్లడించాడు.

అసలు సమావేశంలో ఒకఒప్పందం ఏమీ జరగలేదట. రెండు గంటల తర్వాత ఆ సమావేశం వాయిదా పడింది. మళ్ళీ చర్చల కొనసాగింపు పరు తేదీనేమీ నిర్ణయించలేదు.

## జహీరాబాదులో శ్రీ అనంతరాంగౌడ్ గోదానం

మెదక్, ఏప్రిల్ 17

మెదక్ జిల్లా జహీరాబాదులో ప్రముఖ ఎస్సెస్సెల్సీ కర్ణాటకుడు సమాజకార్యకర్త అగు శ్రీ అనంతరాంగౌడ్ 19వ తేదీ ఉదయము 9-30గంటలకు పేదలకు 1-1/2 గోవులను గోవత్సాలనూ దానమివ్వనున్నాడు. ఈ గోదానోత్సవానికి జిల్లా కలెక్టరు శ్రీ వి.ఎస్. శాస్త్రి అధ్యక్షతవహిస్తారు శ్రీ అనంతరాంగౌడ్ సొంత భూమిలో పేదలకు 300 అంత్యోదయ కార్డులు పంచాలని ఉన్నారు. ఆయన కూడలోని తన 84ఎకరాల భూమిని భూదానముగా ఇచ్చివారు కూడా. ఇటీవల గవర్నర్ జహీరాబాదు విచ్చేసినప్పుడు శ్రీ అనంతరాంగౌడు 500 రెక్కుడు జాతీయ రక్షణ నిధికి గవర్నరుకు అందజేశారు.

.....

## అంబేద్కర్ జన్మదినోత్సవము

హైదరాబాద్, ఏప్రిల్ 17

నగర రిపబ్లికన్ పార్టీ సభ్యులు, నియోబౌద్ధులు గత ఆదివారము వాడుకి శ్రీ. జాజాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేద్కర్ 78 వ జన్మదినోత్సవము జరిపారు ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ బి.రాజ్‌దేవ్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. యం. రాజు, (బ్రొఫెసర్) బి. యం. తిరుపతి, ఇ.వి. సన్నయ్య తదితర ప్రముఖులు డా॥ అంబేద్కర్ సేవాదిరతిని కొనియాడారు. రాష్ట్ర బౌద్ధసంఘము యీ సభను యేర్పాటు చేసింది.

## పెనుకబడినతనం నిర్ణయ నిధి

# ఆర్థిక ప్రాతిపదిక

పంజాబ్‌కాక గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు కూడా ఒప్పుకున్నాయట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత ప్రభుత్వ సూచన ప్రకారం వెనుకబడినతనాన్ని నిర్ణయించేందుకు కులాన్ని కాకుండా ఆర్థిక స్థితిని ప్రాతిపదికగా గైకొనేందుకు గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు అంగీకరించాయని లోకసభలో నేడు 13 మంది కలిసి చేసిన ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీ హోంమంత్రి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ ప్రకటించారు. పాత్రెట్ బాలోసేలు తటస్థదళాల సైనిక అధికారి జనరల్ కాంగ్లీ సైనిక స్థానాన్నికూడా ముట్టడించడానికి సిద్ధమౌతున్నట్లు తెలుస్తున్నది.

ఇటుమంత్రి చెప్పిన రెండు సైనిక దళాలు, మొత్తము 150 మంది సైనికులు, మూడుటాంకులు ఒకగ్రామము నుంచి రైలుటికెడపట్టు వార్త బాగా ప్రచారమైనదనే జనరల్ కాంగ్లీ అవిముఖం దర్యాప్తు చేయుటకు వాల్గు టాంకులను పంపినట్లు కూడా తెలుస్తున్నది. యుద్ధవిరమణ అనంతరం మళ్ళీ విశ్వాసించిన యీ యుద్ధంలో తటస్థుల పక్షాన ముగ్గురు మరణించినట్లు, ఇద్దరు గాయపడినట్లు మరో ఇద్దరి జాడ తెలియడంలేదనీ వార్త అందినది.

## యుద్ధవిరమణ తర్వాత కూడా యుద్ధప్రజ్వలన

వియంటైన్, ఏప్రిల్ 17

కమ్యూనిస్టు అనుకూల పాత్రెట్ లావో పేరిట నిన్న యుద్ధ విరమణ పంథని అతిక్రమించి తటస్థపేరల అధీనంలో చెంగ్ కాంగ్ రోడ్డు సమీపాన ఉన్న రెండు స్థావరాలను వశపర్చుకొన్నట్లు ప్రకటింపబడింది. పాత్రెట్ లావోసేలు తటస్థదళాల సైనిక అధికారి జనరల్ కాంగ్లీ సైనిక స్థానాన్నికూడా ముట్టడించడానికి సిద్ధమౌతున్నట్లు తెలుస్తున్నది.

ఇటమ్మంత్రి చెప్పిన రెండు సైనిక దళాలు, మొత్తము 150 మంది సైనికులు, మూడుటాంకులు ఒకగ్రామము నుంచి రైలుటికెడపట్టు వార్త బాగా ప్రచారమైనదనే జనరల్ కాంగ్లీ అవిముఖం దర్యాప్తు చేయుటకు వాల్గు టాంకులను పంపినట్లు కూడా తెలుస్తున్నది. యుద్ధవిరమణ అనంతరం మళ్ళీ విశ్వాసించిన యీ యుద్ధంలో తటస్థుల పక్షాన ముగ్గురు మరణించినట్లు, ఇద్దరు గాయపడినట్లు మరో ఇద్దరి జాడ తెలియడంలేదనీ వార్త అందినది.

## యునైటెడ్ కమ్యూనియల్ బ్యాంకు సిబ్బంది కోపరేటివ్ క్రెడిట్ సొసైటి

హైదరాబాదు, ఏప్రిల్ 17

ఇటీవల పర్యాటకేయబడ్డ యునైటెడ్ కమ్యూనియల్ బ్యాంకు సిబ్బంది కోపరేటివ్ క్రెడిట్ సొసైటి కార్యవర్గానికి యీదిగువపేరు యెన్నికయినవారు. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు వి. జానకీరామయ్య అయ్యర్, వి. నరసింగరావు, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. సూర్యనారాయణ మూర్తి, ఎస్. రాజారావు, కోశాధికారి శ్రీయుత. పద్మనాభన్.

.....

## యూనివర్సిటీ విద్యార్థులకు ఎన్. సి. సి. శిక్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 18

1988 64 విద్యాసంవత్సరం నుండి కృషి కాయిలను కాలేజీలకు ఎన్. సి. సి. శిక్షణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్బంధం చేస్తున్నట్టుల ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడినది.

# చైనా నాయకుల విదేశ యాత్రలు

తన ఎత్తులను కప్పిపుచ్చుకోటానికి తాపత్రయం

చైనా ప్రధాన కమ్యూనిస్టు అధ్యక్షుడు శ్రీ లియూషావో-చీ, అతని విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ, ఉత్తరకొరియా ఇండోనీషియా, బర్మా, కంబోడియా దేశాలలో పర్యటించి వచ్చి అయిదు దేశాలు దాటారు. వారి ఈ యాత్ర పెద్దగా ఉత్సాహాన్ని రేకెత్తించింది ఇందుకు కనీసం రెండు కారణాలైనా వున్నాయి. మొదటిది. పన్నెండు సంవత్సరాల క్రితం చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రారంభమైనప్పటినుంచీ ఆ దేశపు అధినేత ఎన్నడూ దేశం విడిచి వెళ్లలేదు. రెండవది. ఆయన ఈ పర్యటనలో ఉద్దేశమేమిటా అని కుతూహలము కలుగుతున్నది. నిజం చెప్పాలంటే శ్రీ లియూషావో-చీ ఈ సాహసాన్ని చేయటం అసాధారణ విషయం కావటంతో, ఈ పర్యటన ఆదర్శాలకు ప్రత్యేక ప్రాముఖ్యం వుంది. ఈ సమయంలో ఈ పర్యటనను కొనసాగించుకుంటటంతో ఆయన సాధించాలని ఆశిస్తున్నది యేమిటో అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

చైనా అగ్రనాయకులు ఒక విధమైన వ్యయం సమృద్ధతకు వేచి వుంటారు, ఒకపరుగుతో ప్రపంచంలో నివసిస్తూ కర్ణాకర్ణిగా ఒప్పు విషయాలను బట్టి ప్రపంచ పరిస్థితులపై నిర్ణయాలు చేసుకుంటూ, అట్టి తీర్పులను గడపటంలోనే వారు సంతృప్తి చెందుతారు. కాయు పిజ్ఞానం, జ్ఞానం శిఖరాన్ని అందుకున్నామని వారి నమ్మకం. మన మనోభావాలకి తమకు అయిష్ట ప్రదర్శనంలో పరాసతి సంబంధాలు వుండవలసిన అవసరం లేదని వారి విశ్వాసం. తమ దేశాన్ని దర్శించిన అతిథులకు అతిథ్యమివ్వడమే తమ మహోన్నతమని. అలా చేయటం వల్ల తమకు ఉన్నత స్థాయి లభిస్తుందని వారు తలుస్తారు.

మరొక విషయమేమంటే, వారి కథనం చైనా నాయకులు ప్రపంచములో వాలాజాలాన్ని శత్రువుగా భావిస్తారు. వారు విదేశాలను దర్శిస్తుంటే, ముఖ్యముగా కమ్యూనిస్టు కాని దేశాలలో పర్యటిస్తున్నపుడు భద్రతా యేర్పాట్లు పెద్ద పెట్టున జరుగుతాయి. భద్రత యేర్పాటు విధానం ఏది గూడా లోపరహితమైంది కాదు కాబట్టి చైనా నాయకులు యింటిపట్టునే భద్రంగా వుంటారని అనుకునేవారు. శ్రీ లియూషావో-చీ దర్శిస్తున్న మూడు దేశాలలోను భద్రతా యేర్పాట్లు బహిరంగంగా పాటిస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. ఇండోనీషియా, బర్మా కంబోడియా దేశాలకు కమ్యూనిస్టు చైనాపై స్నేహ సానుభూతులు లేవని చెప్పలేముగదా, చైనా ప్రధాన పార్టీ అధ్యక్షుని రక్షణకు వారు అంత ఆదుర్దా పడవలసి వున్నప్పుడు శ్రీ లియూషావోచీ ముందెన్నడైనా యీతరదేశాలు చేటినైనా దర్శించినపుడు వాటి భయాందోళనలు ఎలా వుండబోయేదీ మనము ఊహించుకోవచ్చును.

శ్రీ లియూషావో-చీ యిప్పుడు యిట్టి పర్యటనలకు తీవ్రతరంగా నిరసనోద్యుతుడైనాడు కాబట్టి, తన పర్యటన చాలా ముఖ్యమైనది అయన భావిస్తున్నాడన్నది నిజం. అయిన అలా అంతరాయానికి కారణమేమిటి? అయన పాలిస్తున్నమని భావిస్తున్న లక్ష్యాలను పరిశీలిస్తే దీనికి సమాధానము లభిస్తుంది. ముఖ్యమైన మూడు ఆసియా దేశాలలో తమ పరాజయాన్ని ఎగరేయించుకోటం కారి సమాధేయం. ఇందుకు కారణము ఆ దేశాలలో చైనా గురించి బాగా తెలియాలనే గాక ప్రస్థావంటే గూడా చైనాను గూర్చి ఎక్కువగా తెలియాలని వుద్దేశమైవుంది. చైనాతో మనకున్న సంబంధాలవృద్ధిపై ఇండియా-చైనా చర్చలను పరిశీలిస్తుంది. ఇండియాతో పోటీపడుతూ ఆసియా మనవైపుకు తిప్పుకోవాలని చైనా భావిస్తుందని మట్టుకు విస్మరించరాదు. ఇంతకన్ని పెద్దలక్ష్యాలనే సాధించాలని చైనా పూనుకుందని మరచిపోరాదు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రపంచంలో జనపన్న వివాదాలు, తగాదాల విషయంలో చైనా తాను సోవియట్ రష్యాతో పోటీ పడుతున్నట్లు భావిస్తుంది. ఇందులో కొన్ని మాటలలోను ఈ పోటీ తత్వం మరీ తీవ్రరూపం దాల్చింది. ఆసియా, ఆఫ్రికాలలో రష్యాకు వ్యతిరేకంగా చైనా వైఖరిని బలపరచాలని శ్రీ లియూషావో-చీ అభ్యర్థిస్తున్నాడు- అయితే రష్యాపట్ల ఇతరులు ప్రతికూల వైఖరులు కొన్ని చైనాకు యెదురౌతున్నాయి మొదటిది పాలా దేశాలు చైనాను రాజకీయ విషయాలలో చేతి బలికావడాన్నిగా యెరుగుతాయి. రెండవది, చైనా యే అర్థిక విషయాలలో వెనకబడి వుండటంతో అభివృద్ధి

(శేషం 6 వ పుటలో)

—శ్రీ పేంభాటియా—

## గోవా కళాశాలలకు బొంబాయి యూనివర్సిటీ గుర్తింపు

బొంబాయి, ఏప్రిల్ 17

జూన్ నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరం నుండి బొంబాయి విశ్వ విద్యాలయము గోవాలోని మరో నాలుగు కళాశాలలకు అనుబంధ స్థాయిని మంజూరు చేయనున్నట్లు తెలుస్తున్నది. ఇంతకుముందే రెండు గోవా కళాశాలలను బొంబాయి యూనివర్సిటీ గుర్తించింది.

## క్యూబా ప్రధాని రష్యా పర్యటన

మాస్కో, ఏప్రిల్ 17

ఈయేడాది క్యూబా ప్రధాని ఫిడల్ కాస్ట్రో రష్యా పర్యటనకు రానున్నాడు. ఈసందర్భంగా కాస్ట్రో రష్యాప్రధాని నికిటా క్రుశ్చేవ్‌ను కలిసి ఉభయదేశాలమధ్య స్నేహ సంబంధాలు పెంపొందించే అంశాలను గురించి చర్చిస్తాడని తెలుస్తున్నది.

కాస్ట్రో రష్యా పర్యటనకు ఎప్పుడు బయలుదేరేది ఇంకా నిర్ణయంకాలేదు.


మంచి ఆరోగ్యానికి కీలకం

స్వస్తిక్
మెడిసినల్ కేస్టర్ ఆయిల్
Shilpi S.O.M. 7 Tel. స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి



వేలం వేలం వేలం

గోషామహాల్ కుంటలో 400 చ. గ. వైశాల్యాపు స్థలములో అధునాతన సౌకర్యములతో నిర్మించబడిన నూతన గృహము 21-4-63 ఉ॥ 11-0 గం. వేలం వేయబడును.

కొనదలచినవారు ఇంటిని మరియు సంబంధించిన డాక్యుమెంట్లను 20-4-63 వరకు తనిఖీ చేసుకోవచ్చును.

షా అండ్ కంపెనీ
(పబ్లిక్ ప్రాపర్టీ ఆక్షనీర్స్)
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్



హైదరాబాద్ ప్రముఖులచే పేకరించబడినవి

తప్పక దర్శించండి:

21-4-1963 ఆదివారం ఉ॥ 11-0 గం॥

ఆబిడ్‌రోడ్ లోని మూసా బిల్డింగ్ నందు

గొప్ప వేలం అమ్మకం

ఫ్యూరియోస్, పూర్వపు నైజా పాలకులయి కంచుప్రతిమలు, ఇంగ్లీష్ కాస్కెట్, కట్లరీ, గ్లాస్, ఇ. పి. వేర్ బాందిలీలు, వ్యాస్కెట్లు, వర్షియన్ తివాచీలు, డ్యూరీలు రిఫ్రిజిరేటర్ విద్యుత్‌పరికరాలు అందముగా తయారుచేయబడిన ఫర్నీచర్ అలంకరణ వస్తువులు.

ఏప్రిల్ 20 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

కాంచి: మూసా బిల్డింగ్ ఆబిడ్‌రోడ్, హైదరాబాద్-1. ఫోన్: 41849




## హైదరాబాద్-ఎ

శుక్రవారం ఏప్రిల్ 19

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30సుప్రభాత్, 6-40అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 మా కుత్తావళి, 7-00 తె-వా, 7-15ప్రస్తుతాంశము. 7-20 గాంధీ మార్గము, 7-30 ఆకాశవాణి రికార్డులు, 7-45 కమలాదేవి ధన(శ్రీ), ఖయాల్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 ఎస్. కాశాంబ: 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 ఆంగ్ల కార్యక్రమము దేశభక్తి గీతము, 1-30 కమలాదేవి ధన(శ్రీ): ఖయాల్, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వికలె, 2-10ఉ-వా, 2-20 హైద్రాబాద్ వికలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (ఉర్దూ), 7-30 హైదరాబాదు వికలె, 7 తీరకర్ణాటక సంగీత కచేరి, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గడ్డిపోతలు పాటి కథనము: ఎస్. రాఘవరావు, 9-45 వాటిక (ఉర్దూ), 10-15 కమలాదేవి ధన(శ్రీ): ఖయాల్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్—బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.20 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

49.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, వి. ఎస్. అనంతరావు: వీణ, 2-30 ప్రసార సమాప్తి.

67.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఆయ శేరి రూపకము రచన: ఎం. శివప్రసాద్, 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఇండియా - నైజా భూతం, 9-30 హైద్రాబాదు ఎ వలె, 9-45 ఎస్. కాశాంబ, 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.


దేశరక్షణ సందేశంతో

రెండు నాటికలు

సరిహద్దు సమరం

అగ్గిగుండెలు

రవీంద్రభారతిలో

ఇండియన్ నేషనల్ థియేటర్ చే

(27-4-1963) న సాయంత్రం 7 గంటలకు

ప్రదర్శన

టిక్కెట్లు:- రు. 2, రు. 1 మాత్రం.

వసూలైన మొత్తం దేశరక్షణ నిధికి యివ్వబడును.

టిక్కెట్లు సమాచార కేంద్రం (సమాచార పౌర సంబంధాల శాఖ, ముకరంజాహిల్స్, హైద్రాబాదు) వద్ద లభించును.


# పాఠశాలల్లో మూడు భాషల బోధన

## విద్యామంత్రుల సంఘం సిఫారుసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

విద్యా మంత్రుల మహాసభ నియమించిన విద్యా మంత్రుల సంఘం సమావేశం యిక్కడ రెండురోజులపాటు జరిగి యీ ఉదయం ఆఖరయింది. కేంద్ర విద్యా మంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు

త్రిభాషా సూత్రం అమలు విషయాలను సమగ్రంగా పరిశీలించి, సాధించిన ప్రగతిపట్ల యీ సంఘం సంతృప్తి వ్యక్తపరిచింది. స్థానిక పరిస్థితులకు అనుగుణ్యంగా, కొన్ని పర్దుబాట్లు అనివార్యమైనా, మాతృభాష లేదా ప్రాంతీయ భాషగాక తక్కిన భాషల స్థానం, బోధన ప్రమాణాలు-వీటి విషయంలో అన్ని రాష్ట్రాలలోనూ వీలైనంతవరకూ ఒకేరీతిని త్రిభాషా సూత్రాన్ని అమలుజరపడం అవసరమని యీ సమావేశంలో అంగీకరించబడింది. హిందీ భాషను పరిజ్ఞానంగా పరిజేశ పెట్టాలని సూచించిన ప్రభుత్వంచేసిన నిర్ణయం పట్ల, పాఠశాలా దశలో ఇంగ్లీషును నిర్బంధ పాఠ్యాంశంచేస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల యీ సంఘం సంతృప్తి వ్యక్తపరచింది. త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలలోనూ ఒకేవిధంగా అమలుజరిపేందుకు యీ చర్యలు దోహదం చేస్తాయని యీ సంఘం అభిప్రాయపడింది.

పాఠశాలా దశలో కనీసం మూడు భాషలనైనా బోధించాలని, సెకండరీ స్కూలులో విద్య పూర్తిచేసి వెళ్ళుతున్న విద్యార్థికి ఈ భాషలలో తగిన జ్ఞానం పుంజేట్లు చూడాలని ఈ సంఘం సూచించింది. శుద్ధవ అవసరంకాని భాషను మూడు సంవత్సరాలకు తక్కువ లేకుండా బోధించాలి. ఈ అవసరాలకు తగిన యేర్పాటులేని రాష్ట్రాలు ఈ త్రిభాషా సూత్రం అమలుకు తగిన చర్యలను వెంటనే తీసుకోవాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

హిందీ మాట్లాడే రాష్ట్రాలలో ఈ త్రిభాషా సూత్రాన్ని అమలుపరచటంలో ఆధునిక భారతీయ భాషను మూడవ భాషగా తీసుకోవాలని ఈ సంఘం సూచించింది. ఆధునిక భారతీయ భాషస్థానే ప్రాచీన భాషను బోధించవచ్చును. అయితే ఆ ప్రాచీన భాషను కాంపోజిట్ కోర్సులో భాగంగానూ, లేదా ప్రత్యేకంగా ఎన్నుకున్నప్పుడుగానీ బోధించవచ్చును. ఆధునిక భారతీయ భాషలలో ఒకటి పాఠశాలా పాఠ్యాంశాలలో భాగంగా క్రమంగా వీలైనంత త్వరగా, తప్పక బోధించబడేట్లుగా ఈ త్రిభాషా సూత్రాన్ని హిందీ మాట్లాడే రాష్ట్రాలలో అమలుపరచాలని ఈ సంఘం సిఫారసు చేసింది. హిందీ మాట్లాడనట్టి రాష్ట్రాలలో హిందీని బోధించటానికి ఏ పద్ధతులు అనుసరించబడుతున్నాయో ఆ పద్ధతులలోనే హిందీ మాట్లాడే రాష్ట్రాలలో ఆధునిక భారతీయ భాషా బోధనకు యేర్పాట్లు చేయటానికిగాను ఆ రాష్ట్రాలకు 100 శాతం ప్రాతిపదికపైన ఆర్థిక సహాయం యివ్వాలని గూడా ఈ సంఘం సిఫారసు చేసింది.

హిందీ మాట్లాడని ప్రాంతాలకు గాను హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వటానికి చేయబడిన యేర్పాట్లను సమీక్షించటమైంది. శిక్షణా యేర్పాట్లను పరీక్షించి, వారి అభివృద్ధికి విద్యా ప్రమాణాలలో అధిక సమాన త్వాన్ని సాధించటానికి చర్యలను సూచించటానికిగాను విద్యా మంత్రిత్వ శాఖక సంఘాన్ని యేర్పాటుచేయాలని సిఫారసు చేయబడింది.

ఈ సంఘం సభ్యులందరూ, రెండు రోజులూ యీ సమావేశానికి హాజరయ్యారు. వారిలో ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి (శ్రీ) పి. వి. జి. రాజు, అస్సాం విద్యా మంత్రి (శ్రీ) దేవ్ కాంత బారువా, మద్రాసు విద్యా మంత్రి (శ్రీ) ఎమ్. భక్తవత్సలం, ఉత్తరప్రదేశ్ విద్యా మంత్రి ఆచార్య జుగల్ కిశోర్, పశ్చిమ బెంగాలు విద్యా మంత్రి, (శ్రీ) రాయ్ మహేంద్ర నాథ్ చౌదరి వున్నారు. కేంద్ర విద్యా శాఖ ఉపమంత్రిణి (శ్రీమతి సౌందరం రామచంద్రన్ కూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

## సికింద్రాబాదులో క్రొత్త రిక్రూట్‌మెంటు కార్యాలయం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

భారత సైన్యములో వ్యక్తిగత అభిరుచులకు తగిన అనేక రకాల ఉద్యోగాలున్నాయి. విద్యార్థులిలిటరీ ఎవరైనా రేడియో ఇంజనీరు, ఎలక్ట్రిషియన్, ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్ లేక మోటారు మెకానిక్, మోటారు డ్రైవరు, ఫిట్టర్, వెల్డర్, వడ్రంగి కళాయి పని కమ్మరిగానూ లేక క్లర్కుగానూ, స్టోర్‌మన్ లేక ఇతర నిపుణతలేని కార్మికులుగాను చేరడానికి అవకాశముంది. ప్రత్యక్షముగా యుద్ధము చేయడానికన్నా, తనకు వచ్చిన ఇతర పనులు చేయడానికి అభిలషించు దృఢకాయులు సరక రాన్యులనుంచి యస్.యస్.యల్.సి. ఉత్తీర్ణులైన వారి వరకూ- సైన్యంలో చేరవచ్చు.

ఈ ప్రాంతములో ఉండేవారికి సులభముగా ఉండేందుకై సికింద్రాబాదు 219 క్లబ్బు రోడ్డులో కొత్తగా ఒక రిక్రూటింగు ఆఫీసు తెరువబడింది. లాంబాయి ఇంజనీర్స్, కెప్టెన్, ఎస్. ఎస్. ఇంటోట్కూర్ ఆఫీసర్ ఇన్ చార్జిగా నియమించబడినారు. ఆయనను ఉదయము 8 గంటలనుంచి సాయంత్రము 8 గంటలవరకు ఎప్పుడైనా కలుసుకోవచ్చు. ఆయన టెలిఫోన్ నెం. 72810.

అంతేగాక హైద్రాబాదు, రెడ్ హిల్స్, రేస్ కోర్సు ఇన్‌స్టిట్యూట్ మరియు కేన్సర్ ఆసుపత్రిలో కాస్మెటికముగా ఇన్ ఫర్మేషన్ బ్యూరో, రిక్రూటింగ్ సెంటర్ నెలకొల్పబడుతుంది. ఈబ్యూరో ప్రతిరోజు ఉదయము 8 గంటలనుంచి పనిచేస్తుంది. పైనికళాశాలకు అవసరమైన పనివారాలకు ఉచితముగా శిక్షణ ఇస్తుంది. అభ్యర్థులకు ఉచిత భోజనవసతి రోజుకు రూపాయలు రుసుములు వరకూ 3 నెలల వెలవు. స్వగృహానికి రాకపోకలకు ఉచితంగా ప్రయాణపు టికెట్లు ఇవ్వబడుతాయి. అంతేగాక యస్.యస్.యల్.సి. (మెట్రిక్) ఉత్తీర్ణులైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ప్రారంభవేతనముగా నెలకు రూ. 77.50లు ఇతరులకు 62.5 లు ఇవ్వబడుతాయి.

## కర్నూలు జిల్లాలో ఉత్తమ గ్రామం

బ్రాహ్మణ కొట్కూర్ ఎన్నిక

కర్నూలు, ఏప్రిల్ 17

కర్నూలు జిల్లాలో ఉత్తమ పంచాయతీగా నందికొట్కూరు తాలూకాలోని బ్రాహ్మణకొట్కూరును ఎన్నుకున్నారు. ఈ గ్రామానికి రు. 5 00/- లు మంజూరు చేశారు.

కింది గ్రామాలు జిల్లాలోని పంచాయతీ సమితులలో ఉత్తమపంచాయతీలుగా ఎన్నుకొనబడినవి. కర్నూలు ఓర్వకల్లు, కోడుమూరు- గూడూరు, డోన్ - డోన్, నంది కొట్కూరు- జల్లూరు, బేతంచెర్ల-బేతంచెర్ల, నంద్యాల-పెనరవాయి, పాణ్యం- తమ్మడపల్లి, ఎం. వి. నగర్-చింతకొమ్మదిన్నె, కోయిల కుంట్ల- భీమునిపాడు, పంగాలమ-గోవిందపల్లి, బనగానపల్లి-బనగానపల్లి, రుద్రవరం-ఎర్రగుడిదిన్నె మాచాపురం - బోయదాగనుపాల, అత్మకూరు-తిమ్మాపురం, ఎర్రగొండపాలెం-కుంకుంపాడు, కొమరోలు-వలకలపాడు, బేస్తవారపేట-కందులాపురం, గిద్దలూరు-అంబవరం, ఆలూరు- చిప్పగిరి, ఆదోని-మదికెరె, ఆస్పరి - కంతనపల్లి, ఎమ్మిగనూరు-మంగలగూడూరు, కోసిగి-ఇప్పపురం, దేవనకొండ- పెద్ద చెల్లటూరు, పత్తికొండ-ఎద్దులదొడ్డి

## విజయవాడ

(337.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 మా కుత్తావళి, 7-00 తె-వా, 7-15 చేటివిశేషం, 7-20 గాంధీ మార్గము, 7-30 వి-వి-కవకదుర్గ, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గీతాలు. 8-30 హైద్రాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము పాపారాయుడు ఏకపాత్రాభినయం అభినేత: శ్రీధర్ ప్రస్తుత విశేషము మన కర్తవ్యము. 1-00 విశ్వ విద్యాలయాలు, 1-30 భారత దేశము: నైజాభూతము, రూపకము, 1-40 హిం-వా. 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము గ్రామలక్ష్మి స్త్రీల కార్యక్రమము వేపవిత్తు ప్రసంగం ప్రబోధ గీయము గ్రామవాడి రంగుల పాట్నం పిల్లల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం దేశభక్తి గీతం విశేషాశేమిటో చేయంగల చిన్న పాటలు. 7-30 అయ శేరి రూపకము, 7-45 సంగీత కచేరి, 8-55 పల్లెనుండి పలే, 9-30 వాటిక, 9-45 వి-ఎల్- జానకిరామ: వీణ, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## మైలవరంలో స్వచ్ఛంద సేవాదళ శిక్షణ శిబిరం

బాపూజీ ఉన్నతపాఠశాల వార్షికోత్సవం కూడా

(సూ- విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 17

మైలవరం పంచాయతి సమితి ఆధ్వర్యములో గ్రామీణ అత్యవసర సంఘ అధ్యక్షులకు, దళపతులకు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ ఓరియెంటేషను శిక్షణ తరగతులు ఏప్రిల్ 6 నుండి 12వ తేదీ వరకు పంచాయతి సమితి అధ్యక్షుడు జమపలడిరవి, దేశ రక్షణ, గ్రామీణ స్వచ్ఛంద సేవాదళముల గురించి శ్రీ మాగంటి, అంకినీడు (యం-పి-జిల్లా పరిషత్ చైర్మన్) 11వ తేదీ సాయంత్రం ఉపన్యసించారు. దేశరక్షణకు, గ్రామ రక్షణకు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళములు చేయవలసినవిధానము, వాటివల్ల జరుగు పురోగమనములు చక్కగా బోధించారు

తదనంతరం మైలవరం బాపూజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవమునకు శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదికను చదివినారు. శ్రీ మాగంటి అంకినీడు జిల్లాలోనున్న పెద్ద వున్నత పాఠశాలలలో మైలవరం పాఠశాల ఒకటని పాఠశాల అన్ని విధముల అభివృద్ధిలో నున్నందుకు సంతోషము తెల్పినారు, పాఠశాల భవనమునకు మంజూరైన గదులు నిర్మించుటకు కమిటి వారు నిరాళ మిచ్చే మండల జిల్లా పరిషత్ ద్వారా మరి కొంత సొమ్ము మంజూరు చేయించి పాఠశాల అభివృద్ధికి సహాయము చేయగలనని తెల్పినారు

మైలవరం సమితి అధ్యక్షులు, జిల్లా పరిషత్ వుపాధ్యక్షులు శ్రీ యస్. ఆర్- వి. జి. నరసింహారావు విద్యార్థులకు బహుమతులు పంచి పెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల వందనములతో సభముగిసినది, రాత్రికి శ్రీ మాగంటి అంకినీడు తదితర పెద్దలకు మైలవరం సమితి అధ్యక్షులు విందు చేసినారు.

### ఇందుపల్లిలో

ఇందుపల్లి గ్రామము వున్నత పాఠశాల 18వ వార్షికోత్సవము కూడా 12వ తేదీ సాయంత్రం శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షతను జరిగినది. సభలో శ్రీ కాశాని వెంకటరత్నం (యం.ఎల్.ఏ) శ్రీ పి. శ్రీరామమూర్తి (యం. ఎల్. సి) శ్రీ కె. వీరభద్రయ్య, పలువురు పెద్దలు వుపన్యసించారు.

శ్రీ కాశాని వెంకటరత్నం విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టినారు. రాత్రికి శ్రీ నల్లా విశ్వేశ్వరరావు యింట విందు జరిగినది.

శ్రీ అగ్రజ సత్యనారాయణకు సన్మానం

విజయవాడ గవర్నరుపేట గీతాభక్త సమాజమునకు కామకోటి పీఠం మేనేజరు శ్రీ సాంబమూర్తి శాస్త్రి 19వ తేదీ విచ్చేసిన సందర్భముగా శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్యదీక్షితులుగారి అధ్యక్షతన జరిగిన సభలో సమాజము లోగత 5 మాసములుగా భాగవతో పన్యాసములు ఇచ్చుచున్న శ్రీ అగ్రజ సత్యనారాయణకు రు 150/- భక్తులు ఇచ్చి సన్మానించారు-

శ్రీ సాంబమూర్తి శాస్త్రి కామకోటిపీఠం అతిథులు. కుంకుమ భక్తులకు ప్రసాదంగా అంద జేశారు.

## మలేషియా ప్రతిపాదన పట్ల రష్యా ఆందోళన

న్యూయార్క్, ఏప్రిల్ 17

మలేషియా ఫెడరేషన్ నిర్మాణ ప్రతిపాదన పట్ల రష్యా ఆందోళన చెందుతున్నదని సమితిలోని మాజీ రష్యా ప్రతినిధి నికోలాయి ఫెడరెంకో విన్న వించాడు

మరో కూటమిని తయారు చేసే ప్రయత్నాలు మలేషియా ఫెడరేషన్ నిర్మాణం ద్వారా సాగుతున్నాయనీ ఏ విధంగానూ యీ ప్రయత్నాలు శాంతి కారకాలుకావని అతడు పేర్కొన్నాడు.

## క్రొత్తపేట సమితిలో బాకీలేకుండా పన్నుల వసూళ్ళు

రాజమండ్రి, ఏప్రిల్ 18

తూర్పు గోదావరి జిల్లా. క్రొత్తపేట తాలూకా, క్రొత్తపేట పంచాయతి సమితిలోని పంచాయతిలన్నిటిలో మాటికి నూరుపాళ్ళు పన్నులు వసూలయినట్లు తెలుప బడుతున్నది.

క్రొత్తపేట సమితిలో పన్ను మొత్తపంచాయతిలన్నిటిలోను (37 రెండవ తరగతి, 4 నోటి పైడు) పంచాయతి విస్తరణాధికారి శ్రీ వి. వెంకట్రాయుడు దివిసలు పంచాయతి ఆఫీసుల పరిపాలనలో అధ్యక్షులు, సిబ్బంది త్రికరణశుద్ధివలన కాల పరిమితి సంవత్సరములు మందివున్న బకాయిలతో సహా మొత్తము పన్నులన్నియు నూటికి నూరుపాళ్ళు వసూలు పరచబడినవి.

## రాష్ట్రపతి భవనంలో బిరుదు ప్రదానోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఈ సంవత్సరం భారతరత్న, పద్మ విభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ బిరుదులు సంపాదించిన వారికి వాటి తాలూకు పత్రాలను నేడు రాష్ట్రపతి భవనంలో దర్బార్ మండపములో జరిగినబిరుదు ప్రదానోత్సవంలో రాష్ట్రపతి స్వయముగా అందజేశారు. దీని తరువాత ఒక విందు జరిగింది.

ఈబిరుదులు శాస్త్రజ్ఞులకు, సాహిత్య విద్యాంసులు, ఒక జర్నలిస్ట్, వర్షియన్ విద్వాంసునకు, రాష్ట్రపతి, ప్రశంసా పత్రాలు బహూకరించారు

ఈ సంవత్సరం ఇద్దరికి భారత రత్న బిరుదులు, ముగ్గురికి పద్మవిభూషణ బిరుదులు, 12 గురికి పద్మభూషణ్ బిరుదులు, 21 మందికి పద్మశ్రీ బిరుదులు లభించాయి. ఈ బిరుదులు లభించిన వారి పేర్లు ఇవి:

భారత రత్న:

1. డాక్టర్ జాకీర్ హుస్సేన్, 2 డాక్టర్ పాండురంగ వామన్ కానే.

పద్మ విభూషణ్:

1. మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హరివినాయక్ పటాస్కర్;

2. మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టరు ఆర్కాట్ లక్ష్మణస్వామి మొదలియార్.

3. పశ్చిమబెంగాలు శాసనమండలి అధ్యక్షుడు - డాక్టర్ సునీతికుమార్ చటర్జీ పద్మభూషణ్ బిరుదులు లభించిన వారిలో ఈ క్రిందివారు కూడా ఉన్నారు. డాక్టర్ కామూరు లక్ష్మణరావు - ఇంజనీరు, పార్లమెంటు సభ్యుడు

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగం అధిపతి, ప్రొఫెసరు అయిన డాక్టర్ తిరు వెంకట రాజేంద్ర సేషాద్రి.

పద్మ శ్రీ బిరుదు లభించినవారిలో శ్రీ మెర్‌పల్లే ఫ్రెడరిక్ అస్వాల్డ్ డిమెల్లో (ఆకాశవాణి వార్తా విభాగం) నయ్యద్ ముస్తాఫ్ అలీ (ఇండోరి క్రికెటింగ్ ప్రకటకుడు) ప్రశంసా పత్రాలు లభించినవున్న సంస్కృత విద్వాంసులు.

ఆచార్య వారి దామోదర్ వెలంకార్ పండిత బ్రహ్మదత్త జిజ్ఞాసు శ్రీ అగ్నిహోత్రం శాకదేశగవాకా కార్యర్ ప్రశంసాపత్రం అందుకున్నవారిలో జాన్ డబ్ల్యు. ఫిషర్, వర్షియన్ విద్వాంసుడు. డాక్టర్ మహమ్మద్ నిజాముద్దీన్.

## రేవా మహారాజు పదగల తెల్లపులులు

భారత ప్రభుత్వం కొనదలిచినదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

రేవా మహారాజు పోషణలో ఉన్న తెల్లపులులన్నింటినీ భారత ప్రభుత్వం కొనదలిచినది. ఆపలాపులను అడవులలో విడిచి పెట్టాలని మహారాజా కోరినట్లుగా తెలుస్తున్నది.

రేవా మహారాజుగారి స్వీకరించే తెల్లపులులను ఢిల్లీ జంతు ప్రదర్శనశాలలో చేరుస్తారు. తెల్ల పులులు చాలా అరుదుగా ఉంటాయి.

నిన్న ఈ విషయాన్ని వ్యవసాయ మంత్రి డా॥ శ్రీ రాంసుభాగ్ సింగ్ లోకసభలో తెల్లడించారు.

## మద్రాసులో కొత్త అమెరికన్ కాన్సుల్ జనరల్‌గా డా॥ ఆల్బర్టు బి. ఫ్రాంక్లిన్

మద్రాసు, ఏప్రిల్ 17

మద్రాసులో కొత్త కాన్సుల్-జనరల్‌గా నియుక్తులయిన డాక్టర్ ఆల్బర్టు బారంక్ ఫ్రాంక్లిన్ నేటి ఉదయము పగరాకకు వచ్చారు. ఆంతర్జాతీయ వ్యవహారాలు, విద్యాశిక్షణములో దీర్ఘకాలానుభవంగల డాక్టర్ ఫ్రాంక్లిన్ వయస్సు 54 ఏళ్ళు. వీరు హార్వర్డు యూనివర్సిటీ డాక్టరేట్ ఉన్నది. డాక్టర్ ఫ్రాంక్లిన్ రాయబారి ఉద్యోగంలో 1949లో చేరారు.

ఈయన డాక్టర్ థామస్ దబ్ల్యు. సైమన్స్‌స్థానే పని చేస్తున్నారు డాక్టర్ సైమన్స్ ఉద్యోగంనుండి రిటైరుఅయినారు.

## అఖిలభారత మరమగ్గాల సంఘం

బొంబాయి, ఏప్రిల్ 18

మహారాష్ట్ర, గుజరాత్, మైసూరు, మద్రాస్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలోని మరమగ్గాల పరిశ్రమల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై అఖిల భారత మరమగ్గాల సంఘాన్ని ఏర్పరచ నిర్ణయించారు.


రాజేంద్రనగర్ ఉస్మానియా యూనివర్సిటీ

అగ్రికల్చర్ కాలేజి విస్తృతీకరణ బ్లాక్ కార్యక్రమంలోని ఖాళీలు

I. ఎక్స్‌టెన్షన్ సర్జెస్టు మ్యాటర్ స్పెషలిస్టు: 2 పదవులు:-
(1) అగ్రికల్చర్ &
(2) హోమ్ సైన్సు మెంటెనెన్స్.
వేతనం: రు. 300-500.
విద్యాయోగ్యతలు: (1) అగ్రికల్చర్.
ముఖ్యమైనది (ఎ) అగ్రికల్చర్‌లో బి. ఎస్సి.
(బి) 3 సంవత్సరముల అనుభవం.
కోరబడినవి: (ఎ) అగ్రికల్చర్‌లో ఎం. ఎస్సి.
(బి) తెలుగు లేక ఉర్దూ భాషాజ్ఞానం.
(2) ముఖ్యమైనవి: (ఎ) అగ్రికల్చర్‌లో బి. ఎస్సి.
(బి) అగ్రికల్చర్ ఎకనమిక్స్‌లో ప్రత్యేక శిక్షణ.
(సి) 3 సం॥ ఫీల్డ్ లేక బోధన అనుభవము.
కోరబడినవి: (ఎ) అగ్రికల్చరల్ ఎకనమిక్స్‌లో ఎమ్. ఎస్సి.
(బి) తెలుగు లేక ఉర్దు భాషా జ్ఞానము.

II. ఫీల్డు ఇంటర్ ప్యూపర్స్: 3 పదవులు
వేతనం: రు. 200-400
విద్యాయోగ్యతలు: (ఎ) అగ్రికల్చర్‌లో బి. ఎస్సి.
(బి) తెలుగు మరియు ఉర్దూ భాషాజ్ఞానం.

III విలేజ్ లెవెల్ వర్కర్లు: 5 పదవులు (పురుషులకు 3, స్త్రీలకు 2)
వేతనం: రు. 110-180
విద్యాయోగ్యతలు: (ఎ) మెట్రిక్యులేషన్.
(బి) గ్రామసేవక్ శిక్షణ కేంద్రం లేక వెటరినరీ సైన్సు పాఠశాలలో శిక్షణ పొందిన గ్రామసేవక్.
(సి) ఫీల్డు అనుభవం: పురుషులకు 4 సం॥ స్త్రీలకు 3 సం॥
(డి) తెలుగు మరియు ఉర్దూ భాషాజ్ఞానం.

అన్ని పదవులకు నోటు: (1) 40 సం॥ కంటె తక్కువ వయస్సు.
(2) కొన్ని విద్యాయోగ్యతలలో పరిపూర్ణమైన యోగ్యతలుగల అభ్యర్థుల విషయములో అధికారి నిర్ణయాన్ని బట్టి వయస్సు సడలింపు వుండును.
(3) సబ్జెక్టు మ్యాటర్ స్పెషలిస్టు పదవుల విషయంలో రిక్రూటయినవ్యక్తికి అనుభవజ్ఞులైన వ్యక్తులను ఉదాహరించిన వేతనములలో నియామకమునకు పరిశీలించబడును. అట్టివారి విషయంలో వయస్సు సడలించబడును.

తెల్లకాగితముపైన 8 కాపీలలో దరఖాస్తులు డా॥ డబ్ల్యు. ఎం. ఎస్సి. పిహెచ్ డి. ఫిష్ కె. ఎస్. యు. యు. ఎస్. ఎ. ఐ. ఇంటర్ డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ పాపుర్ వాడి హైదరాబాద్-22 (ఆం. ప్ర)కు పంపవలెను.

దరఖాస్తులు పోస్టుద్వారా లేక వ్యక్తిగతముగా అందజేసే అభ్యర్థి పైన "ఎక్స్‌టెన్షన్" అని పేర్కొనవలెను. దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేది 1-5-1963.

## ఆర్మూర్ టౌన్ మున్సిపాలిటీ కార్యాలయం

నెం. 454 తేది 11-4-1958

## ప్ర క ట న

ఆర్మూర్ టౌన్ మున్సిపాలిటీ 11-4-1958 తేదీన ప్రత్యేక సమావేశం జరిపి 1956 హైద్రాబాద్ జిల్లా మున్సిపాలిటీల చట్టం మరియు 1960 హైద్రాబాద్ జిల్లా మున్సిపాలిటీల నిబంధనలలోని అక్షాయ్ నిబంధనల ప్రకారం మున్సిపల్ పరిహద్దులలో అక్షాయ్ డ్యూటీ పన్ను 11-6-1958 నుండి అమలు జరుపబడునని తీర్మానించబడినదని ఇందుమూలమున అందరికీ తెలియజేయనైనది.

అత్యంతరములను జాతపూర్వకంగా ఒక నెలలోపు అధ్యక్షుని అడగుటకు పంపే మొదట పరిశీలించబడును.

పన్ను విధించబడు వస్తువు రేట్ల వివరములు దిగువ సుచాపరించబడియున్నవి.

ఎ. గంగారెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
టౌన్ మున్సిపాలిటీ ఆర్మూర్

| వస్తువులు | రేట్లు |
|---|---|
| అన్ని విధములైన ధాన్యములు | మణుగుకు 0-10 న. పై. |
| అన్ని విధములైన పిండి పదార్థములు | (పిండి తయారుచేసే ధాన్యముల పైన ప్రస్తుతముగల రేట్ల పైన 75% పన్ను) |
| వైన్స్ మరియు స్పిరిట్స్ | ఇంపీరియల్ గ్యాలనుకు రు. 1/- |
| బీర్ | " " 2 అణాలు |
| చక్కెర — బెల్లం | హండ్రెడ్ వెయిట్‌కు 0-50. |
| వెయ్యి | క్వార్టర్‌కు రు. 1/- |
| వెయ్యికి బదులు వుపయోగించునవి (విధంగా కలిపివున్నప్పటికి) స్వచ్ఛమైన వెయ్యి కాకుండా ఐతే స్వచ్ఛమైన నేతితో చేర్చబడిన ఉపయోగించుటకు పనికివచ్చు పదార్థములు పిండి వంటలకు ఉపయోగించు కెకటబుల్ నూనెతోసహా. | క్వార్టర్‌కు రు. 1/- |
| టింబర్ రైల్వే స్లీపర్స్ కాకుండా | మార్కెట్ విలువకు 8% |
| ఆర్టిఫిషియల్ పద్ధతిలో తయారు చేయబడిన స్లీపుడ్ లేక ఏయితర కొయ్యకు | " " " |
| పంట చెరకు | టన్నుకు 9 అణాలు |
| చార్‌కోల్ | టన్నుకు రు. 1/- |
| టీ | పౌనుకు 9 న. పై. |
| కోల్ | టన్నుకు 7 అణాలు |
| దాగితలు — (ఎండువి) | హండ్రెడ్ వెయిట్‌కు 12 అణాలు |
| దాగితలు — (పచ్చివి) | " " 8 అణాలు |
| సిమెంట్ | టన్నుకు రు. 1/- |
| మన్నపుకాగు (పాలాడ్ స్టోన్స్) | 100 చ. అడుగులకు రు. 1/- |
| ఐరన్ అండ్ స్టీల్ — కాగితం | టన్నుకు రు. 2-8-0 |
| కార్బన్ లేక ఇతర ఆవరణ వస్తువులు | హండ్రెడ్ వెయిట్‌కు రు. 1/- |
| ప్లాట్లోర్డ్స్ | " " 8 అణాలు |
| తినేపదార్థములు | |
| (ఎ) కాకస్ అండ్ వోర్ | 6¼% అడ్వలారెమ్ |
| (బి) పేబుల్ బట్టర్ | |
| (సి) పేబుల్ బట్టర్ కాక ఇతర బట్టర్ | |
| (డి) పండ్లు (రేక్ట్, టిన్డ్, బాటిల్డ్, కాక్డ్, కార్బోన్డ్) | |
| (ఇ) రేవ (" " ") | |
| (ఎఫ్) చీజ్ | |
| (జి) కన్ఫెక్షనరీ | |
| (హెచ్) జామ్స్, జెల్లీస్ | |
| (ఐ) పాలు కన్‌డెన్స్‌డ్, పిఔర్డ్ | |
| (జె) అన్ని విధములైన విదేశీ ఆహార పదార్థములు | |
| (కె) విటల్స్ | |
| (ఎల్) కోకో అండ్ చాక్‌లెట్స్ | |
| (ఎమ్) బిస్కట్స్ అండ్ కేక్స్ | |
| (ఎన్) లార్డ్ | |
| (ఓ) పండ్ల రసములు మరియు అన్ని విధములైన పానీయములు | |
| (పి) అన్ని విధములైన ఆహార మరియు పానీయ పదార్థములు (కేన్డ్, టిన్డ్, బాటిల్డ్, కాక్డ్, కార్బోన్డ్) ప్రత్యేకించబడినవికాక. | |
| (క్యు) తెల్లటి పాలపొడి | |
| (ఆర్) మైల్డ్ పాలపొడి | |
| (ఎస్) మూవ అండ్ మిల్క్ క్రీం | |
| లారీరజాదా ఛార్జీ | రు. 2/- |
| బండి రవాణా ఛార్జీ | 0-25 |

(దేవిదాస్ శర్మ)
అధ్యక్షుడు
టౌన్ మున్సిపాలిటీ ఆర్మూర్.

12-4-58


రేపు సా॥ 2-30 కు గొప్ప విడుదల

కాల్పనికమైన సంగీతమయ చిత్రం

శ్రీ హరిహర మూవీస్:

# తల్లి బిడ్డలు

(తెలుగు)

కా॥ కృష్ణకుమారి, రాజశ్రీ, హేమలత, బాలయ్య, హరనాథ్, నాగయ్య, లింగమూర్తి, శివరావు, మీనాకుమారి.

దర్శకత్వం: వి. ఎస్. శ్రీనివాసరావు

సంగీతం: బి. శంకరరావు

దిల్‌షాద్ హైద్రాబాద్

రాజేశ్వర్ సికింద్రాబాద్

రెండు థియేటర్లలో ఆటలు: 2-30, 6-15, 9-30.

ఎస్. ఎస్. ఎ. పి. విడుదల


## 24 మంది రైల్వే ఉద్యోగులకు బహుమతి ప్రదానం

కేంద్ర మంత్రి శ్రీస్వరణ్ సింగ్ చే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

విధి నిర్వహణలో అసమాన ప్రతిభా విశేషాలను ప్రదర్శించిన రైల్వే ఉద్యోగులకు కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ 24 బహుమతులను నిన్న బహూకరించారు. ఈ అవార్డు అను అందుకొన్న వారిలో రైల్వేను ప్రమాదాల బారిమంచి తప్పించిన యీముగ్గురు ముగ్గురు రైలింజన్ డ్రయివర్లు, ఏగురు ఫైర్‌మన్లు వున్నారు. వారి పేర్లు వరుసగా యిచి- కె- పి- రైలెన్‌వాల్ (సెంట్రల్ రైల్వే), కె.వి- వర్మాకర్ (ఎస్ ఇ.ఎఫ్- రైల్వే), ఎం. షాఫిక్ (వార్తుతస్ట్రిక్ రైల్వే, శ్రీయుతులు కె. పాండు (సెంట్రల్ రైల్వే), ఎస్- కె-లోన్ (తూర్పు రైల్వే), ప్యారాసింగ్, ఎస్. పార్థసారథి (ఆగ్నేయ రైల్వే), శ్రీ వి. పి- మీనన్ (దక్షిణ రైల్వే) ఎస్-ఇ-ఎఫ్- రైల్వేకు చెందిన ఒక స్టేషన్ మాస్టర్ శ్రీ ఆర్. డి. జెనర్జీ వైద్య సైనిక దళాలు దురాక్రమణ చర్యలు జరిపిన సమయంలో తనవిధులను అప్రమత్తతతో నిర్వహించినందుకు ఆయనకు బహుమతి యివ్వబడినది. భారతదేశంలోని మహిళా కాన్స్టిటుయంట్ శిక్షణాశాలలో అగ్రశ్రేణి చెందిన కుమారి మీనాక్షి శ్రీదాతంగంలో రైల్వేకు గొప్ప ఖ్యాతిని సాధించిపెట్టినందుకు ఆమెకు కూడా బహుమతి యివ్వబడినది.

ఈ సందర్భంలో రైల్వేల మంత్రి పాల్గొంగిస్తూ బహుమతులు యివ్వడానికై రైల్వేలలో పనిచేయు 11 నక్షరలక్షల మంది ఉద్యోగులలో యెంపిక చేయబడ్డవారి సంఖ్య బహుస్వల్పమన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సోవియట్ పద్ధతులలో ఈ ఉద్యోగుల సేవా నిరతిని గుర్తించవలసిన సమయమొచ్చి వున్నదన్నారు. తిలాయ్ కర్మాగారంలో పనిచేయు వెయ్యిమంది ఉద్యోగులలో 7 వందల మంది చేసిన కృషిని సోవియట్ గుర్తించడం జరిగింది.

రైళ్ళలో భోజనాలు కల్పించే విషయంలో రైల్వేశాఖ ప్రయాణీకులు తెలుపు అభిప్రాయాలను మన్నించటం జరుగుతోందన్నారు వీరు. అంతాంతర పరిస్థితులలో రైల్వే సిబ్బంది తమవిధులను అప్రమత్తతతో వ్యవహరించారని రైల్వేల మంత్రి శ్రీ సింగ్ పేర్కొంటూ యికముందు కూడా అదే విధముగా వ్యవహరించగలరని ఆశిస్తున్నామన్నారు. తర్వాత రైల్వే బోర్డు అధ్యక్షులు శ్రీ ధరంచంద్ ప్రసంగించారు.

## పెట్రోలియం పెట్రోలజీ కోర్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పెట్రోలియం పెట్రోలజీ కోర్సుల ప్రవేశ పెట్టడానికి గుజరాత్‌లోని రెండు విశ్వవిద్యాలయాలు స్కీములు అందజేసినవని కేంద్ర శాస్త్రీయపరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి హుమాయూన్ కబీర్ తెలిపారు.

## పౌర రక్షణ శిక్షణ సంస్థ

హైద్రాబాదు నగరంలో ఏర్పాటుకు నిర్ణయం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

హైద్రాబాద్‌లో పౌర రక్షణ శిక్షణ పరిధను ఏర్పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది- ఈ సంస్థలో పౌర శిక్షణ విమానదాడులనుండి జాగ్రత్త పడటం, విమానదాడుల అనంతర తర్వాత గూర్చి శిక్షణ గడువబడుతుంది- దీనిలో శిక్షణ పొందిన అధికారులు పౌర రక్షణ దళాలు ఏర్పాటు చేయగలరు- వరదలు తుఫాను అగ్ని ప్రమాదాలవంటి పరిస్థితులలోగూడా ఇట్టి శిక్షణ ఉపయోగకారి కాగలదు-

## గృహనిర్మాణ కార్యక్రమాలకు అదనపు నిధుల సేకరణ

పరిశీలన జరుగగలదని కేంద్ర ఆర్థికమంత్రి హామీ

న్యూఢిల్లీ, ఏప్రిలు 17

తృతీయ ప్రణాళిక కాలములో మిగిలిన సంవత్సరాలలో గృహనిర్మాణ కార్యక్రమానికి ఇంకా ఎక్కువ నిధులను సేకరించే విషయం ఎమాత్రం వీలున్నా పరిశీలింపబడగలదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కేంద్ర గృహనిర్మాణ శాఖల మంత్రులకు హామీ ఇచ్చారనీ, తమతమగృహనిర్మాణ ప్రాజెక్టుల నిమిత్తం ఇంకా ఎక్కువ నదరుల సమీకరణకై వారు కృషిచేయవలసిందని ఆయన వలవాడెప్పారనీ తెలుస్తున్నది.

కేటాయింపులు తగ్గినప్పటికీ గృహనిర్మాణ కార్యక్రమం కుంటుపడకుండా చూడడానికి అనుసరించదగు పద్ధతులనుగురించి చర్చించే నిమిత్తం కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఒక కేంద్ర గృహనిర్మాణ బోర్డును నెలకొల్పే విషయమై చర్చిస్తూ శ్రీ దేశాయ్ యీ బోర్డు రాబోయే రోజుకు విధులు నేరవేరించగలదో చూడవలసి ఉన్నదనీ, దీనివల్ల ప్రత్యేకమైన ఉపయోగం ఉన్నదో లేదో పరిశీలించవలసిఉన్నదనీకన్నారు. అధికారులను కార్యతత్పరను విశేషీకరించే పద్ధతి తనకు ఇష్టమనిచెబుతూ శ్రీ మొరార్జీదేశాయ్ ప్రయోగాత్మక కేంద్ర గృహనిర్మాణబోర్డు ఏర్పాటు విషయము పరిశీలించవలసి ఉన్నదనికూడా అన్నారు.

ఆహారం, వస్త్రాలతోపాటు ప్రజలకు గృహవసతి కల్పించడంకూడా ఎంతో ముఖ్యమనీ అందుకుగాను అయా రాష్ట్ర ప్రభుత్వాలు గృహనిర్మాణ కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యము కల్పించవలసిఉన్నదనికూడా ఆయన అన్నారనీ తెలుస్తున్నది.

## మేయర్ వద్దకు ఫుట్‌పాత్ వ్యాపారుల రాయబారం

హైద్రాబాదు, ఏప్రిల్ 17

ఫుట్‌పాత్ వ్యాపారుల తరపున ఒక రాయబారవర్గం నగరమేయర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్పొరేషన్ స్థాయీసంఘ అధ్యక్షుని కలుసుకొన్నారు. ఫుట్‌పాతు వ్యాపారులు యెదుర్కొంటున్న యిబ్బందులను సమస్యలను పేర్కొంటూ ఒక మెమోరాండాన్ని నగర మేయర్‌కు సమర్పించారు. ఈ రాయబారవర్గానికి శ్రీయుతులు యం. యస్. హామీ ఎం ఎల్.ఏ. రహమత్ అలీ, ప్రభృతులు నాయకత్వం వహించారు.

## పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 17

గుంటూరుజిల్లా, పల్నాడు తాలూకాలోని విన్నెల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సంధ్యాలపిద్దారెడ్డిని మే 1వ తేదీనుంచి ఆ పదవినుంచి తొలగిస్తూ నర్సారావుపేట రెవెన్యూడివిజన్ ఆఫీసరు ఉత్తర్వు జారీచేశారు.

## వెనుకబడ్డ తరగతుల అభ్యర్థులు

ప్రీ ఎగ్జామినేషన్ శిక్షణకేంద్రం

హైద్రాబాద్, ఏప్రిల్ 17

ఐ.ఎ.యస్. ఐ.పి.యస్. తదితర భారత స్థాయిలో జరుగు ఇతర పోటీ పరీక్షలకు కూర్చోవడలచిన నిమ్నజాతులు, నిమ్న తరగతులకు చెందిన అభ్యర్థుల కొరకు ప్రీ ఎగ్జామినేషన్ శిక్షణ కేంద్రం ఒకటి దక్షిణరాష్ట్రాల అవసరాలమేరకు ఉద్దేశంతో మైసూరు విశ్వవిద్యాలయము అధ్వర్యాన 1962 అక్టోబరునుంచి ప్రారంభించబడింది. ఈ కేంద్రం బెంగుళూరులో నెలకొనివుంది. ఈ సంవత్సరం ఈ కోర్సుకు 80 మంది అభ్యర్థులు మాత్రమే చేర్చుకోబడ్డారు. అసలు ఇందులో 75మంది చేరడానికి అవకాశముంది.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ పథకము నడుస్తున్నది. అభ్యర్థులకు లోధన జీవనభృతి ఖర్చులన్నింటిని భారత ప్రభుత్వమే భరిస్తుంది.

ఈ కేంద్రములో తరువాతి కోర్సు 1962 అక్టోబరునుంచి ఆరంభమవుతుంది. 1962 సెప్టెంబరుశేక అక్టోబరు ప్రాంతంలో అభ్యర్థులనుచేర్చుకోవడం జరుగుతుంది.

## కాపీ రైటు చట్టం

ఫిన్‌ల్యాండుకు విస్తరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

1958 ఏప్రిల్ 4వ తేదీ నాటి భారతప్రభుత్వ అసాధారణ గజెట్‌లో ఒక ప్రకటనద్వారా భారతప్రభుత్వం 1957 సంవత్సరపు కాపీరైటు చట్టాన్ని 1957లో 14వ చట్టము ఫిన్‌ల్యాండ్‌కు విస్తరించనేసిందని కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొకప్రకటనలో వెల్లడి చేసింది....

## పంచదార కంట్రోలు ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత రక్షణ నిబంధనల క్రింద లభించిన అధికారాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు చక్కెర కోటాను నిర్ణయించడానికి వానిని ఫ్యాక్టరీలవద్ద విక్రయించడానికి నిర్దేశిస్తూ ఒక ఉత్తర్వును జారీచేసింది-


గృహలక్ష్మి

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

ఎ జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా- సికింద్రాబాద్
ఆటలు: 6-30 మరియు 9-30

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

పాటలు: సరిగీతం:
షకీల్ రవి

ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా నడుస్తున్నది.



రేపు మధ్యాహ్నం 11-45 కు రాయల్‌లో విడుదల

ఇంపైన పాటలు, కాల్పనికమైన సంగీతముతో మిమ్ముల తన్మయులనేయు ఉత్తమ వినోద చిత్రం

చూచి ఆనందించుటకు సిద్ధంగా వుండండి

వి. డి. కపూర్స్:

# ఏ దిల్ కిస్కో దూం

కా॥ శశికపూర్, రాగిణి, బయశ్రీగాడ్కర్, శివన్, అన్వర్, ఆగ.

దర్శకత్వం: కె. మిశ్రా సంగీతం: ఎస్కాల్ ఖురేషీ

రాయల్ హైద్రాబాద్ & మిసర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-45, 3-00, 6-15, 9-30.

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

రెండు థియేటర్లలో ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ మధ్యన ముందుగా మీ సీట్లను బుక్ చేసుకోండి.

—మ్యూచికల్ ఫిలిమ్స్ విడుదల.



నేడే చూడండి! నేడే చూడండి!

దీపక్ మహల్ హైద్రాబాద్ — థియేటర్ అంబలి సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-00, 9-30.

2వ వారం:

శ్రీ విజయ్ వరంగల్ — పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

కమనీయమైన దృశ్యాలతో నిండిన చిత్రం

అన్నపూర్ణా వారి:

# చదువుకున్న అమ్మాయిలు

—వజయగ.



ప్రపంచ ప్రఖ్యాత అమెరికన్ ఐంద్రజాలికుడు

# జాన్ కల్వర్ట్

(JOHN CALVERT)

హైద్రాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల ప్రజలకు విడ్కోలిస్తున్నారు

తన ప్రదర్శనలచూచి ఆనందించుటకు కృతజ్ఞతలు తెలుపుతున్నాడు

## నేటిరాత్రి తుదిరెండాటలు 6-30 & 9-0 గం॥

బొంబాయి వెళ్లుకుండటంవల్ల తిరిగి ఇచ్చట వీరి ప్రదర్శనలు ఉండబోవు

ప్రపంచపు ఈ గొప్ప ప్రదర్శనను తిలకించే తుదిఅవకాశాన్ని జారవిడుచకండి

బ్రాడ్‌వే లేపు అందమైన బాలికలు బాలుర బృందాన్ని

ఫ్లయింగ్ సాసర్ ఐటమ్‌ను తిలకించండి

రేట్లు: రు. 1/- 2/- 3/- 5/-లు

రవీంద్రభారతి (నేషనల్ థియేటర్‌లో)

ఏర్పాటు చేసినవారు: హైద్రాబాద్ ఎడ్యుకేషన్ సొసైటి

(Bahar)


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ

## ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ సాంకేతిక పాఠశాలల్లో ప్రవేశము

# ప్ర క ట న

I. ఆంధ్రా పాలిటెక్నిక్ కాకినాడ, (2) ఎస్. వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ తిరుపతి, (3) ప్రభుత్వ పాలిటెక్నిక్ విజయవాడ (4) ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్, (5) జూనియర్ సాంకేతిక పాఠశాల మారేడ్‌పల్లి సికింద్రాబాద్‌లకు అనుబంధించబడియున్న జూనియర్ సాంకేతిక పాఠశాలలో 8 సంముల సర్టిఫికెట్ కోర్సుకు ప్రవేశమునకు దరఖాస్తులను 20-5-1958 లోపు సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్ల ప్రిన్సిపాల్స్‌కు అందునట్లు పంపవలెను.

II. రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతములో నివసించు అభ్యర్థులు ఆంధ్రా పాలిటెక్నిక్ కాకినాడ, ప్రభుత్వ పాలిటెక్నిక్ విజయవాడ, ఎస్. వి. పాలిటెక్నిక్ తిరుపతికి అనుబంధించిన జూనియర్ సాంకేతిక పాఠశాలల్లో ప్రవేశమునకై దరఖాస్తులు పంపుటకు అర్హులు. హైద్రాబాద్ జిల్లా (హైద్రాబాద్, సికింద్రాబాద్ ఇరుట నగరములతోసహా) నివాసముగల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూనియర్ సాంకేతిక పాఠశాల మారేడ్‌పల్లి సికింద్రాబాద్‌కు మాత్రమే పంపించవలెను. తెలంగాణాలోని మిగతా 8 జిల్లాలలో నివసించు అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్‌కు అనుబంధించిన జూనియర్ సాంకేతిక పాఠశాలలో ప్రవేశమునకై పంపించవలెను.

III. దరఖాస్తులు తెల్లకాగితముపైన దిగువ సుచాపరించిన వివరముల పేర్కొనుచు అట్టి వాటిని ఇనిస్టిట్యూషన్ ప్రిన్సిపాల్‌కు పంపించవలెను.

(1) అభ్యర్థి పేరు (పెద్ద అక్షరములలో)
(2) తండ్రి/ గార్డియన్ పేరు (పెద్ద అక్షరములలో)
(3) పూర్తి పోస్టల్ అడ్రసు
(4) క్రీస్తుశకర ప్రకారం పుట్టిన తేది, వయస్సు (సర్టిఫికెట్ జతపరుచవలెను.)
(5) విద్యా యోగ్యతలు: (సర్టిఫికెట్ జతపరుచవలెను)
(6) కొత్త 8వ తరగతి లేక పాత 8వ ఫారంలో పొందిన మార్కులు (సర్టిఫై చేసిన మార్కుల జాబితా పత్రం జతపరుచవలెను)
(7) వర్గము: నిమ్నజాతులు/ వెనుకబడ్డ తరగతులకు సంబంధించి వున్న యెడల (సర్టిఫికెట్ పంపవలెను.)

IV. ప్రవేశమునకు కనీస విద్యాయోగ్యతలు:- జూనియర్ సాంకేతిక పాఠశాలల్లో ప్రవేశము పొందదలచే అభ్యర్థులు గుర్తింపబడిన పాఠశాలలో కొత్త 8వ తరగతి లేక పాత 8వ ఫారం ప్యాసయి వుండవలెను. అభ్యర్థులు ప్రవేశము పొందునట్టి సంవత్సరంలో జూలై 1వ తేదీకి 14 సం॥ నిండి మరియు 18 సం॥ పూర్తి కానట్టి వయస్సు కలిగియుండవలెను. నిమ్నతరగతులు, కొండజాతులు, వెనుకబడ్డవర్గముల అభ్యర్థులకు మామూలుగా వయఃపరిమితిలో రియాయితి వుండును.

జూనియర్ సాంకేతిక పాఠశాలల్లో ప్రవేశము పొందిన అభ్యర్థుల నుండి రుసుము వసూలు చేయబడదు.

VI. ప్రవేశము పొందిన అభ్యర్థులలో 50% వరకు మొదటి రెండు సంవత్సరములలో నెలకు రు. 30/- మూడవ (ఆఖరు) సంవత్సరంలో నెలకు రు. 30/-లు రేటున స్టయిఫండ్ దొరుకును. విజ్ఞాన మార్గములనట్టి యీ స్టయిఫండ్లు యివ్వబడును.

VII. జూనియర్ సాంకేతిక పాఠశాలల్లో 8 సం॥ కోర్సు విజయవంతముగా పూర్తిచేసిన అభ్యర్థులకు, పాలిటెక్నిక్సు ప్రవేశమునకు ఎన్నిక అరుపునప్పుడు ప్రాధాన్యత యివ్వబడును.

VIII. ప్రవేశమునకై దరఖాస్తులు పెట్టిన అభ్యర్థులు ప్రవేశము పొందుటకై ఇంటర్‌వ్యూ కోరేయెడల నిర్ణయించబడిన తేదీకి హాజరగుటకు సిద్ధముగా వుండవలెను. అట్టి ఇంటర్‌వ్యూకు అభ్యర్థులకు అయ్యే ప్రయాణపు ఖర్చులు లేక ఇతర ఖర్చులు ప్రభుత్వం చెల్లించదు.

IX. తదితర వివరములకు అభ్యర్థులు సంబంధించిన ప్రిన్సిపాల్స్‌కు వ్రాయవచ్చును.

డైరెక్టర్
సాంకేతిక విద్యాశాఖ
హైద్రాబాద్.

హైదర్‌గూడ
హైద్రాబాద్

Edited printed and published by N. Nrotham Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P)